విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

ఆదివారం 10 నవంబరు 2024 8 పేజీలు

వణికిస్తున్న దోమలు!

- దోమల బెడదతో అనారోగ్యాలపాలవుతున్న ప్రజలు
- చర్యలు చేపట్టంలో అధికారుల విఫలం

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణంలో దోమల బెడద అధికమయింది. ప్రజలు దోమ కాటుకు విల విల్లాడాల్సి వస్తోంది. సాయంత్రమైందంటే చాలు టీ స్టాల్స్ హోటల్స్ ఎక్కడ చూసినా జనం దోమలను తోలుకుంటూ దర్శనమిస్తున్నారు. దోమలు తమ విశ్వరూపాన్ని ప్రదర్శిస్తూ ప్రజలను అనారోగ్యాల పాల్జేస్తున్నాయి. గుడివాడ పట్టణంలో రోజురోజుకు దోమల బెడద విపరీతంగా పెర గటంతో కంటిపై కునుకు కూడా రావటం లేదని పట్టణప్రజలు వాపోతున్నారు. దోమల నివారణకు ప్రజలు మస్కిటోకాయిల్, టార్టాయిస్, ఆల్అవుట్ వంటి పవర్‌ఫుల్ వాటిని ఉపయోగించినప్పటికి ఫలితం మాత్రం శూన్యంగా మారింది. గత 10 సంవత్సరాల నుండి ఎన్నడూ లేనివిధంగా దోమలు పట్టణ ప్రజలపై దాడి చేస్తున్నాయి. ముఖ్యంగా పట్టణంలో దోమలబారిన పడి అనేకమంది డెంగీ, కలరా, మలేరియా తదితర ప్రాణాంతకరమైన వ్యా ధుల బారిన పడి ప్రజలు ఆసుపత్రుల పాలవుతు న్నారు. పట్టణంలో విచ్చలవిడిగా అపార్ట్‌మెంట్ నిర్మాణాలు డ్రైనేజీలను సైతం -మిగతా 2 లో ...

వైద్య వృత్తి దేవుడిచ్చిన వరం

కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రజలకు సేవ చేయడానికి దేవుడు ఎంపిక చేసుకున్న సాధనాలే వైద్యులు. అది ఒక్క వైద్యులకు మాత్రమే దక్కిన గౌరవం. ప్రతి రోగి బాధను తన బాధగా భావించగలిగిన నాడు ఒక్క తప్పు కూడా జరగదని రూరల్ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మంగళగిరి ఎన్నారై జనరల్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వివిధ విభాగాలకు సంబంధించి నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను ఎన్నారై అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావుతో కలిసి మంత్రి ప్రారం భించారు. ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో కృషి చేస్తున్న ఎన్నారై మేనేజ్‌మెంట్‌ను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని పాల్గొని మాట్లాడారు. దేశం లో అత్యున్నత స్థాయికి చేరిన వారిలో ఎక్కువ మంది డాక్టర్లుగా కెరియర్ ప్రారంభించిన వారన్నారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. నేడు ఎన్నో ప్రమాదకర రోగాలు ప్రజలను పీడిస్తున్నాయని, వాటిని అధిగమించడాన్ని ఒక ఛాలెంజ్‌గా తీసుకోవాలని సూచించారు. జీవితంలో ఫెయిల్యూర్ అనేది మనల్ని బలోపేతం చేసేలా ఉండాలని, దాన్ని పాజిటివ్‌గా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు టైమ్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమని, టైమ్‌ని మనం మేనేజ్ చేయగలిగితే విజయం వరిస్తుం దని, లేదంటే టైమే మనల్ని మేనేజ్‌చేస్తుందని పేర్కొన్నారు. తాను తొలిసారి మెడికల్ కాలేజీలో అడుగుపెట్టినప్పుడు అది ఒక ఛాలెంజ్‌గా భావించానని పెమ్మసాని గుర్తుచేసుకున్నారు. న్యూ బేసిక్ ఆఫ్ స్టడిబుల్ -మిగతా 2 లో ...

మహిళల రక్షణకోసం

‘శక్తి టీమ్’

కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఈవ్‌టీజింగ్ అరికట్టడానికి ఇలాంటి శక్తి టీమ్ అవసరం ఎంతైనా ఉందని, నవంబర్ 9వ తేదీన జాతీయ న్యాయ సేవ దినోత్సవం అని, ఇదే రోజు ఈ టీమ్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించడం -మిగతా 2 లో ...

18న సచివాలయాల వద్ద ఆందోళన

విశాలాంధ్ర-తుళ్లూరు : సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన గ్రామ సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించి ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ శివశంకర్ రావు తెలిపారు. రాయపూడి గ్రామంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలతో కలిసి శనివారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కాబోతు ఈశ్వరరావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం హయాంలో పేదలకు -మిగతా 2 లో ...

గ్రామ స్థాయిలో మహిళా సమాఖ్యను బలోపేతం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ: గ్రామాల స్థాయిల నుండి మహిళా సమాఖ్య నిర్మాణాన్ని బలోపేతం చేసుకున్నప్పుడే మహిళల సమస్యల పరిష్కారా నికి ఉద్యమ స్వరూపం మరింత పటిష్టమవుతుందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు సీహెచ్.దుర్గాకోటేశ్వరరావు అన్నారు. మైలవరం మండలం పోరాట నగర్‌లోని మహిళా సమాఖ్య సభ్యత్వ చేర్పింపు కార్యక్రమాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విజయంలోనూ మహిళా శక్తి తప్పనిసరిగా ఉంటుంద న్నారు. అందువల్ల మహిళ చైతన్యంతో -మిగతా 2 లో ...

11న కలెక్టరేట్ ముట్టడి

జయప్రదం చేయండి

భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద ఈ నెల 11న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ(బుజ్జి) పిలుపునిచ్చారు. గుంటూరు నగరంలో కార్మికులు పనిచేసే ప్రదేశాలలో శని వారం ధర్నాకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ ఉచిత ఇసుక పాలసీ నడిపించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎన్ని మార్లు కొత్త -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

వణికిస్తున్న దోమలు!

ఆక్రమించుకుని కట్టడాలు నిర్మించుకోవటంతో మురుగునీరు పారుదలకు తీవ్ర ఆటంకాలుగా మారాయి. దోమల నివారణకు పూర్తి చర్యలు చేపట్టి గుడివాడ పట్టణాన్ని దోమలు లేని పట్టణంగా తీర్చిదిద్దుతామని చెప్పిన మునిసిపల్ అధికారులు దోమల నివారణలో విఫలమయ్యింది. వర్షాకాలం మొదలు శీతాకాలం వచ్చినా పట్టణంలో దోమలు మాత్రం తగ్గలేదు. రాత్రివేళల్లో పట్టణ వీధుల్లో ఉన్నవారికి దోమలను తోలుకునేందుకు రెండు చేతులు చాలడం లేదు. కాళ్ళు, చేతులు కదుపుతూ దోమలు కుట్టకుండా కాపాడుకునే ప్రయత్నాలు చేస్తూ ఎక్కడ రోగాల బారిన పడాల్సి వస్తుందో అని బెంబేలెత్తుతున్నారు. ఏ వీధిలో ఎన్ని సార్లు ఫాగింగ్ జరిగిందో పాలకవర్గం తెలిపాలి.

దోమల పెంపునకు దోహదపడుతున్న డ్రైన్‌లు..

పట్టణంలోని ప్రధాన డ్రైన్‌లతో పాటు అంతర్గత డ్రైన్‌లలోనూ పూడిక తొలగించకపోవటంతో ఎక్కడికక్కడే మురుగు మేటవేసుకుపోయింది. దీంతో ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోవటంతో దోమలకు ఆవాసాలుగా మారాయి. పట్టణంలో నివాసగృహాల మధ్య ఉన్న ఖాళీస్థలాలలో మురుగునీరు చేరి దోమలు వ్యాప్తి చెందటానికి కారణమవుతున్నాయి. ఫాగింగ్, స్ప్రేయింగ్ సరిగా చేయకపోవడమే దోమల బెడదకు కారణంగా పలువురు పేర్కొంటున్నారు. అంతర్గత డ్రైనేజీ విషయానికొస్తే రైల్వేస్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్ కింద నుండి ప్రవహించే చింతలకాల్వ గత 20 సంవత్సరాల నుండి పూడిక తీయకపోవటంతో సమీపంలోని మందపాడు, అరవపేట, పెదఎరుకపాడు, రైలుపేట తదితర ప్రాంతాలలో దోమలు విజృంభిస్తున్నాయి. దోమల నివారణకు పురపాలక సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టి పట్టణ ప్రజలను అనారోగ్యాల బారిన పడకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

వైద్య వృత్తి దేవుడిచ్చిన వరం

అవసరమని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ లక్ష్మీ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రబోధ్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్ చౌదరి, లీగల్ అడ్వైజర్ గొట్టిపాటి రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకోసం శక్తి టీమ్

ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ రోజుల్లో మహిళలపై, బాలికలపై జరిగే నేరాలు తగ్గించడానికి మహిళల రక్షణ కొరకు ఈ కార్యక్రమం చేపట్టడం చాలా బాగుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక అన్నారు. నేడు సమాజంలో మహిళలు, విద్యార్థినులు, చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ మరియు ఇతర నేరాలు నుండి రక్షణ కల్పించి వారికి సత్వర న్యాయం అందించేందుకు శనివారం జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు జిల్లాలో మహిళ పోలీస్ సిబ్బందితో "శక్తి టీమ్" ను ఏర్పాటు చేయగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక, జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ, జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు కలిసి జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. మహిళలు, చిన్నారుల రక్షణ వారి భద్రత మా ప్రధాన ధ్యేయం అని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో నివసించే మహిళలు మరియు ఆడపిల్లల రక్షణ కొరకు శక్తి టీమ్ ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీని అభినందించారు. ఈ టీమ్ కొరకు నియమించబడిన మహిళ పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి. సత్యన్నారాయణ, బందరు డిఎస్పి ఎండి. అబ్దుల్ సుభాన్, ఏఆర్ డిఎస్పి వెంకటేశ్వరరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

11న కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండి

సంస్కరణ తెచ్చినప్పటికీ ఇసుక అందుబాటులోకి రాకపోవడం వల్ల కార్మికులు అలమటించిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి, ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత భవన నిర్మాణ కార్మికుల కోసం ఇసుక ఉచితంగా ఇస్తామని చెప్పి రెండు మూడు పర్యాయాలు ఇసుక పాలసీ ప్రవేశపెట్టినప్పటికీ ఆచరణలో విజయవంతం కాలేకపోయారన్నారు, గృహ నిర్మాణదారులకు బిల్డర్లు, కాంట్రాక్టర్లకు ఇసుక ధర భారమై నిర్మాణాలు ఎక్కడికక్కడ నిలిపివేయడం వలన భవన నిర్మాణ కార్మికులు పనులకు దూరమై ఆర్థికంతో అలమటిస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఇబ్బడిముబ్బడిగా అందే విధంగా చర్యలు చేపట్టి, ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పెండింగ్‌లో ఉన్న 42 వేల క్లైములకు నిధులు మంజూరు చేసి కార్మికులను ఆదుకోవాలని ఆయన కోరారు. సంఘం నాయకులు ఆంజనేయులు మాట్లాడుతూ ఇసుక 108 ర్యాంపులతో పాటు డంపింగ్ యార్డుల్లో ఇసుక నిల్వ చేసి గృహ యజమానులకు బిల్డర్లకు అందుబాటులోకి తేవాలని అన్నారు. పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసి ఇసుక, లారీల ద్వారా రాష్ట్రం దాటి ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా కట్టడి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

18న సచివాలయాల వద్ద ఆందోళన

గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వడం జరిగిందని, ఆయా ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగం కానీ ప్రాంతాలలో కేటాయించడం జరిగిందన్నారు. దీంతో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదని, ప్రభుత్వం ఇచ్చే సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని అప్పటి వైసీపీ ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా మొండిగా ముందుకెళ్ళిందన్నారు. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ పేదల స్థలాల పట్ల సుముఖత చూపలేదన్నారు. పైగా ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం కూడా కేవలం రూ.1.80 లక్షలు మాత్రమే ప్రకటించారన్నారు. ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేమని పేదలు ఎవరు కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదని గుర్తుచేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు హామీ ఇస్తూ ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు చొప్పున ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ముప్పాళ్ళ శివశంకరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల ఇళ్ల స్థలాలు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ఇవ్వాలని మొట్టమొదట కోరినది సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గుర్రంకొండ సత్యానందం, కంభంపాటి దేవుని దయ, కొరగంటి మరియా బాబు, దినేష్, బోదాల హరీష్, కె.కోటేశ్వరరావు, కె.అజయ్ కుమార్, చేకూరి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

నేడు భగవాన్ ధన్వంతరి ఉత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నాయి బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 10వ తేదీన తుమ్మలపల్లి కళాక్షేత్రంలో భగవాన్ ధన్వంతరి జయంతి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ నాయకులు వణుకూరు సురేష్ , అవనిగడ్డ ఆంజనేయులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి బి.రామారావు అధ్యక్షతన జరిగే ఈ ఉత్సవంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి , కొల్లు రవీంద్ర , ఎస్ . సవిత లతోపాటుగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు . అంతేకాకుండా పూర్వపు కృష్ణాజిల్లా శాసన సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని వారు వివరించారు . భారతీయ వైద్యానికి మూలపురుషుడైన భగవాన్ ధన్వంతరి జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని , ఇదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్వహించాలని తాము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు వారు తెలిపారు . ఈ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు.

సమస్యల పరిష్కారం కోరుతూ 104 సిబ్బంది అధికారులకు వినతిపత్రాలు.

విశాలాంధ్ర-కూచిపూడి : గత ప్రభుత్వం అరబిందో యాజమాన్యానికి104 సంచార వైద్యశాల నిర్వహణ అప్పగించడంతో తాము ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మొవ్వమండల104 సిబ్బంది(డీఈవో, డ్రైవర్) ఆందోళనవ్యక్తం చేశారు. దీనిపై తమ న్యాయం చేయాలంటూ మండల తాసిల్దార్ కే మస్తాన్, ఎంపీడీవో జే విమాదేవి లకు వినతి పత్రాలు ఇచ్చామని డీఈవోకైలా కోమలి, డ్రైవర్ రవీంద్ర శనివారం విలేకరులకు తెలిపారు. తాము ఈ నాలుగున్నర సంవత్సరాల్లో అతి తక్కువ వేతనంతో విధులు నిర్వహిస్తున్నామని ఈ వైద్య సేవలను గతంలో మాదిరిగానే పీ.హెచ్.సీ ల పర్యవేక్షణలో నిర్వహించాలని వారు కోరారు. దీనిపై 14 రోజులు కార్యాచరణ రూపంగా నిర్వహణ వ్యక్తం చేయడానికి తమ సంఘం పిలుపునిచ్చినట్లు పేర్కొంటూ తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కూడా డిమాండ్ చేశారు. దీనికి సంబంధించిన డిమాండ్లను పత్రికలకు విడుదల చేశారు.

అడిగొప్పల లెదర్ పార్క్ పునఃనిర్మాణం చేపట్టాలి

విశాలాంధ్ర-దుర్గి : మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం అడిగొప్పల గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వం లెదర్ పార్కు ఏర్పాటు చేసింది. దానిలో మాదిగ నిరుద్యోగులు ట్రైనింగ్ చేసి ఉన్నారు. కానీ ట్రైనింగ్ చేసిన లబ్దిదారుడికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయంగానీ, ఉద్యోగం గానీ రాలేదు. తదనం తరం లెదర్ పార్కుల్లో మిషన్లను ప్రభుత్వ అధికారులు అక్కడ నుంచి తొలగించారు. ఇప్పుడు ఆ భవనం నిరుపయోగంగా మారడంతో అది సంచార జాతులకు నిలయమైంది. కొన్ని కోట్ల రూపాయలతో ఆనాటి టీడీపీ ప్రభుత్వం నిర్మాణం చేపట్టిందని, ఇప్పటికైనా ఈ లెదర్ పార్క్‌ను పునఃనిర్మాణం చేసి పల్నాడు ప్రజల అభివృద్ధికి బాటలు వేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పేరుపోగు రామయ్య కోరారు.

పేద విద్యార్థుల అభ్యున్నతే బిగ్ హెల్ప్ ధ్యేయం

విశాలాంధ్ర-విజయపురిసౌత్: తెలుగు రాష్ట్రాల్లో పేద విద్యార్థుల అభ్యున్నతే బిగ్ హెల్ప్ ధ్యేయమని బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ షేక్ చాంద్ పాషా అన్నారు. శనివారం బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ 22 వ వార్షికోత్సవం విజయపురిసౌత్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిగ్ హెల్ప్ మేనేజింగ్ ట్రస్టీ సరోజిని మాటూరి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాటి భాస్కర్ బాబు, ఆఫీస్ అడ్మిన్ కొత్తపేట శంకరయ్య, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లేష్, మేనేజర్ ధనలక్ష్మి, హెచ్ఎం కాంతారావు, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ పాత్లావత్ రామ్ చంద్ నాయక్, విపి సౌత్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కోట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రామ స్థాయిలో మహిళా సమాఖ్యను బలోపేతం చేయాలి

ఆ విజయాలు మరింత ముందడుగు వేస్తాయని చెప్పారు. అనంతరం ఆమె స్వయంగా సభ్యులు పేర్లు నమోదు చేసి సభ్యత్వ చేర్పింపు కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో కారుమూరి రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి భూక్యా శాంతి, బసవాని కుమారి, కె.లక్ష్మి, ధనమ్మ, పాములమ్మ, పార్వతి తదితరులు నాయకత్వం వహించారు.

చాగంటికి నామినేట్ పోస్టుపై సంబరాలు

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుకు అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (స్టూడెంట్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్) క్యాబినెట్ రాంక్ కేటాయించడంతో పట్ల నాట్య క్షేత్రమైన కూచిపూడిలో ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నామినేట్ పదవుల్లో కేటాయించిన రెండో జాబితాలో ప్రభుత్వ సలహాదారుగా ఆయనను నియమించి క్యాబినెట్ ర్యాంక్ కల్పించి సముచితంగా సత్కరించారని శనివారం పలువురు పేర్కొన్నారు.

అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ మైనారిటీ హోదాపై సుప్రీం తీర్పు అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఉత్తర్ ప్రదేశ్‌లోని అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ మైనా రిటీ హోదాకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ ఒక ప్రకట నలో అన్నారు. యూనివర్సిటీ మైనార్టీ హోదా ఉందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్ర చూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 4: 3 మెజారిటీతో ఇచ్చిన తీర్పు అభినందనీయమని, విశ్వవిద్యాలయానికి మైనా రిటీ హోదాను చట్టం ద్వారా కల్పించారని సుప్రీం కోర్టు పేర్కొనడం జరిగిందన్నారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 30 కింద అలీగఢ్ ముస్లిం యూని వర్సిటీకి మైనార్టీకి హోదా వర్తిస్తుందని సీజేఐ డీవై చంద్రచూడ్ ఇచ్చిన తీర్పు హర్షించదగినదని అన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన బాబు జగజ్జీవన్‌రావు బయోపిక్ షూటింగ్

విశాలాంధ్ర, తెనాలి : స్థానిక రత్నా ఫార్చున్ కళ్యాణమండపంలో ప్రత్యేకంగా నిర్మించిన సినిమా సెట్లో బాబు జగజ్జీవన్‌రావు బయోపిక్ చలనచిత్రం శనివారం ఉదయం ప్రారంభమైందని మా-ఎపి వ్యవస్థాపకుడు దిలీప్ రాజా మీడియా సమేశంలో మాట్లాడారు. వేమూరి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ప్రతిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు, పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర, బిసి సంక్షేమ సంఘ రాష్ట్ర నాయకులు కేశన శంకరరావులు నటీనటులపై క్లాప్ కొట్టారని చెప్పారు. బాబు జగజ్జీవనరావు పాత్రలో మిలటరి ప్రసాద్, భగత్‌సింగ్ పాత్రలో ఎమ్మెల్యే రామాంజనేయులు, చంద్రశేఖర్ ఆజాద్ పాత్రలో విజయచంద్ర నటిస్తున్నారని చెప్పారు. బాబు జగజ్జీవనరామ్ స్వతంత్ర ఉద్యమంలో పోషించిన పాత్ర రాజకీయ నేపథ్యం తదితర స్ఫూర్తిదాయకమైన అంశాలను తెరకెక్కిస్తున్నట్లు తెలిపారు. గతంలో మంత్రులతో సినిమా చేసిన అనుభవంతో ఆరుగురు ఎమ్మెల్యేలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలిపారు. చిత్రానికి డిఓపిగా మురళీకృష్ణ, కెమెరామెన్ వంశీ, ఆర్ట్ డైరెక్టర్ రత్నాకర్, ప్రొడక్షన్ ఇన్‌చార్జ్ శ్రీకాంత్, మేకప్ జనార్దన్, లైటింగ్ మణి, ప్రొడక్షన్ షేక్ హాజీ, పి.రమేష్ తదితరులు పనిచేస్తున్నట్లు చెప్పారు.

చెత్త దుకాణంలో పాఠ్య పుస్తకాలు !

పాత ఇనుపసామాను దుకాణానికి చేరిన పుస్తకాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట : ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకునే పేద విద్యార్థులందరికీ ప్రభుత్వం ప్రతి ఏటా ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తోంది. ఇవి వారికి పూర్తిస్థాయిలో అందేమాట పక్కన పెడితే, పంపిణీ చేయకుండా కార్యాలయంలో నిల్వ చేసిన వీటిని పాత ఇనుపసామాను దుకాణంలో విక్రయించే ప్రయత్నం జరిగింది. ఇలా విక్రయించేందుకు జరిగిన ప్రయత్నాలు అధికారుల పరిశీలనలో వెలుగుచూసిన విషయం ఆశ్చర్యానికి గురి చేసింది. వివరాల్లోకి వెళితే...విస్సన్నపేట మండల విద్యాశాఖ కార్యాలయంలో ప్రభుత్వ విద్యాలయాలకు పంపిణీ చేయాల్సిన పాఠ్యపుస్తకాలు పెద్దమొత్తం పేరుకుపోయాయి. ప్రభుత్వం ఆన్‌లైన్‌లో విద్యాశాఖ నమోదు చేసిన వివరాల ప్రకారం ఎందరు విద్యార్థులు ఉన్నారో, అందరికి మాత్రమే ఈ పుస్తకాలను పంపిణీ చేసి, అదనంగా ఉన్నవాటిని వెనక్కు తీసుకున్నప్పటికీ, విస్సన్నపేట విద్యాశాఖ కార్యాలయంలో పెద్దసంఖ్యలో పుస్తకాలు మిగిలి ఉండటం అనుమానాలకు తావిస్తోంది. ఇలా ఎందుకు జరిగిందనే విషయమై ఉన్నతాధికారులు అంతగా దృష్టి సారించకపోవటంతో పెద్దసంఖ్యలో వీటిని మాయం చేశారని, అధికారులకు సన్నిహితంగా వ్యవహరించే ఒక సీఆర్పీ ఆధ్వర్యంలో ఈ వ్యవహారం నడిచిందనే విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా సోమవారం మరికొన్ని పుస్తకాలను సంచుల్లో మూటలుగా కట్టి విక్రయించగా, వీటిని కొనుగోలు చేసిన పాత ఇనుపసామాగ్రి వ్యాపారి స్వయంగా తన వాహనంతో విద్యాశాఖ కార్యాలయం నుంచి తరలించారు. దీన్ని కొందరు స్థానికులు గుర్తించటంతో విషయం బయటకు పొక్కింది. సమాచారం తెలుసుకున్న ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు ఎమ్మీవో సుధాకర్‌తో కలసి సంబంధిత దుకాణానికి చేరుకున్నారు. అక్కడ పెద్దసంఖ్యలో పాఠ్యపుస్తకాలు ఉండటాన్ని గుర్తించారు. విద్యాశాఖ కార్యాలయ అధికారులు, సిబ్బందే తనకు వీటిని విక్రయించారని వ్యాపారి సమాధానమిచ్చారు. తొలుత తనకు తెలియదన్న ఎమ్మీవో సుధాకర్ తరువాత గతంలో మిగిలిపోయిన, సిలబస్ మారిన పుస్తకాలను తాను ఇలా విక్రయించినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వీటిని విక్రయించరాదని పేర్కొంటూ ఎంపీడీఓ చిన్నరాట్నాలు పుస్తకాల మూటలను తిరిగి ఎమ్మీవో కార్యాలయానికి తరలించారు. ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. విస్సన్నపేటలో బయటపడిన వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికే విచారణకు ఆదేశించినట్లు సమాచారం. పుస్తకాలు, ఇతర సామాగ్రి కార్యాలయంలో ఎంత ఉండాలి, ఎంత విక్రయానికి గురైంది, ఇందుకు బాధ్యులెవరన్న విషయమై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

కోసూరులో లబ్ధిదారునికి ఆటో

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం కోసూరు గ్రామంలో తెలుగు దేశం పార్టీ నాయకులుమురాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ఆటోరిక్షాను ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాలబ్ధిదారునికి అందజేశారు. పమిడిముక్కల మండలం గడ్డిపాడు (హనుమంతపురం) గ్రామానికి చెందిన వేముల రంగారావుకు ఆటో రిక్షా అందజేసిన ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దేవినేని రమేష్, దాతమురాల శ్రీనివాసరావు, కోసూరు గ్రామ నాయకులు పలువురు పాల్గొన్నారు.

Before the Hon'ble Deputy Registrar of Chits, Guntur
Dispute No. 79 / 2023
Between :
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Senior Manager, Arundel pet Branch, Guntur. ...Disputant
And
Mr. A.Bhaskara Rao & Others ...Opponents
Opp. No.2: Mr.Pallepogu Ravi, S/o Poul, Live Stock Asst., O/o Veterinary Dispensary, R.L.Unit, Chintapalli Padu, Yaddanapudi(M), Prakasam Dt.
Opp. No.5: Mr.Sonti Radha Krishna, S/o Venkateswara Rao, Nagayalanka (PO&M), Krishna Dist.
Please take notice that the above dispute is filed against opponents for recovery of amount. The Opponent No's. 2 & 5 are not take the court notices from Hon'ble Deputy Registrar of chits, Gunturt. Hence the suit is posted to **12-11-2024** for appearance of you before the Deputy Registrar of Chits, Guntur at **10.30** AM by person or through an Advocate. If you are fail to attend so, the matter will be heard and decided exparte basis on the material available.
(By the Order of the Hon'ble Deputy Regidtrar of Chits, Guntur)
Foreman / Senior Branch Manager, M/s. Margadarsi Chit Fund Pvt, Ltd., Arundelpet Branch, Guntur. Cell: 9618771325

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా రావి

విశాలాంధ్ర-గుడివాడ : నమ్మకానికి విదేయుడు మూడు పర్యాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లు గుడివాడ టిడిపి టిక్కెటును వదులుకుని విదేయుడిగా ఉంటు గుడివాడ టిడిపి అభ్యర్థుల విజయం కోసం అలుపేరగాని పోరాటం చేసిన తెలుగుదేశం పార్టీ సినియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం నామినేటెడ్ పోస్టుల భర్తీలో రావి వెంకటేశ్వర రావుకు సముచిత స్థానం కల్పిస్తు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా నిమిస్తు ఉత్తరువులను విడుదల చేసింది. గత 20 ఏళ్ళుగా గుడివాడలో టిడిపి జెండాను రేపరేపలాంచాలని 18 కేసులు పెట్టించుకుని, గత పాలకుల అవహేళనతో మాట్లాడినా పటించు కోకుండా టిడిపి అధిష్టానం 4సార్లు గుడివాడ సీటు ఇవ్వకుండ ఉన్నప్పటికి పార్టీ గెలుపుకోసం అహర్నిశలు కృషి చేసిన రావికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు సముచిత స్థానం కల్పించడం పట్ల టిడిపి శ్రేణుల్లో అనందాలు వ్యక్తం చేస్తున్నారు.

చంద్రబాబు నమ్మకాన్ని వమ్ముచేయను : మాజీ ఎమ్మెల్యే రావి

టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తనపై ఉన్న నమ్మకంతో రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమించారని అయన నమ్మకాన్ని వమ్ము చేయకుండ కార్పోరేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం అయన విలేకర్లుతో మాట్లాడుతూ గత 5ఏళ్ళు వైసిపి పాలనలో ఆరాచకాలకు ఎదిరించి పార్టీ కోసం పనిచేసిన కర్యక్రర్తలకు న్యాయం చేస్తాన్నన్నారు.

Before the Hon'ble Deputy Registrar of Chits, Guntur
Dispute No. 52 / 2023
Between :
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd., Rep. by its Senior Manager, Arundel pet Branch, Guntur. ...Disputant
And
Mr.E.Mallikarjuna Rao & Others ...Opponents
To:
Opp.No.4: Mr.Patteti Ravi Kumar, S/o.Jagannadha Rao, Sec.Gr. Teacher, RCM Ele. School, Pezzonipet, Vijayawada, NTR Dist.
Please take notice that the above dispute is filed against opponents for recovery of amount. The Opponent No.4 is not take the court notices from Hon'ble Deputy Registrar of chits, Gunturt. Hence the suit is posted to **12-11-24** for appearance of you before the Deputy Registrar of Chits, Guntur at **10.30** AM by person or through an Advocate. If you are fail to attend so, the matter will be heard and decided exparte basis on the material available.
(By the Order of the Hon'ble Deputy Registrar of Chits, Guntur)
Foreman / Senior Branch Manager, M/s. Margadarsi Chit Fund Pvt, Ltd., Arundelpet Branch, Guntur. Cell: 9618771325

ఎన్‌ఎస్‌ఎంలో 35వ మోంట్ ఫోర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : నగరంలో ప్రసిద్ధిగాంచిన విద్యా సంస్థ అయిన ఎన్ ఎస్ ఎం పబ్లిక్ స్కూల్ మౌంట్ జెనిత్ పేరిట మూడు రోజులపాటు 35వ జాతీయస్థాయి క్రీడలు పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించిన జాతీయ స్థాయి. పాఠశాలలో క్రీడలు పోటీలను వివిధ రాష్ట్రాలకు పాఠశాల విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ పోటీలలో 30 పాఠశాలల నుండి 1200 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఈ క్రీడలు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కిషోర్ కుమార్ (మేనేజింగ్ డైరెక్టర్ ఫర్ క్లీన్ కృష్ణ అండ్ గోదావరి కెనాల్స్) క్రీడాకారులకు స్ఫూర్తి కలిగించేలా జండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి నింపేలా ఇలాంటి క్రీడ పోటీలను నిర్వహించాలని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి తదనగుణంగా వారికి అభిరుచి ఉన్న క్రీడ పట్ల శిక్షణ అందించేలా తర్ఫీద్ ఇవ్వాలని అన్నారు. క్రీడలు శారీరిక దారుఢ్యాన్ని అందించడమే కాకుండా మానసిక ఆనందాన్ని ఉల్లాసాన్ని కలిగించి ఆరోగ్యకరమైన జీవనానికి దోహదపడతాయన్నారు. ఎల్లప్పుడు విద్యతోపాటు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని ప్రణాళికతో కూడిన విద్యను అందిస్తుందని ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రెవరెండ్ బ్రదర్ షైన్ అలెక్స్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసి విధంగా బోధన జరగాలని విద్యతోపాటుగా క్రీడల్లో విద్యార్థులకు సమాన అవకాశాలను కల్పించాలని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే పట్టుదల నమ్మకం ఆత్మవిశ్వాసం వంటివి ఆయుధాలుగా స్వీకరించి సరైన ప్రణాళికలు రూపొందించుకొని వాటికి అనుగుణంగా కృషి చేయాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ మాట్లాడుతూ ఈ క్రీడల పోటీలు విద్యార్థులు ఉత్సాహని నింపేలా పెద్ద ఎత్తున మూడు రోజులపాటు ఈ పోటీలు నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు.

మహారాజ శ్రీ VII అడిషనల్ డిస్ట్రిక్టు జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెం. 379/2021 యిన్ ఐ.ఏ.నెం. 953/2018
యిన్ ఓ.యస్.నెం.129/2012
పల్లపాటి మాలకొండయ్య (డైడ్) వగైరా .... పిటీషనుర్లు/వాదులు
వర్సెస్
కొలిపాకుల బాల వెంకట తానాజీ (డైడ్) వగైరా ....రెస్పాండెంట్లు/ప్రతివాదులు
నోటీసు
1. కొలిపాకుల అరుణ, భర్త లేటు బాల వెంకట తానాజీ
2. కొలిపాకుల బాల వెంకట అమర్‌నాథ్, తండ్రి లేటు బాల వెంకట తానాజీ
3. కొలిపాకులు బాల వెంకట రవికుమార్, తండ్రి లేటు బాల వెంకట తానాజీ
4. కొలిపాకులు బాల వెంకట జయరామ్, తండ్రి లేటు బాల వెంకట తానాజీ
డోరు నెం. 9-63-80, కొత్తపేట, హమీద్ స్ట్రీట్, విజయవాడ, పిన్: 520001
పై దావాలోని పిటీషన్లలో మీకు పలు పర్యాయములు నోటీసులు పంపినను, మీరు ముట్టనందున, ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయనదేమనగా, తేది. **29-11-2024న ఉదయం గం.10-30ని॥లకు**, మీరు గాని, మీ అడ్వొకేటు/ మీ కొలిపాకుల బాలవెంకట తానాజీ మరియు కొలిపాకుల బాల వెంకట జగదీష్ గార్ల అడ్వొకేటు శ్రీ కరవది రాఘవరావు ద్వారా గాని, శ్రీ కోర్టు వారి ముందు హాజరై ఆక్షేపణలు/ అభ్యంతరములు తెలియజేసుకొనగలరు. లేనిచో, మీ పరోక్షమున విచారణ జరుగునని శ్రీ కోర్టువారి ఉత్తర్వులకు మీరు బాధ్యులగుదురని రూఢీగా తెలియజేయడమైనది.
// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //
పత్తిపాటి రామమూర్తి
పిటిషనర్ల తరుపున అడ్వొకేటు,
ఒంగోలు, పిన్:523001
ఒంగోలు, తేది. 24-10-2024

మహారాజ శ్రీ VII అడిషనల్ డిస్ట్రిక్టు జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెం. 380/2021 యిన్ ఐ.ఏ.నెం. 954/2018
యిన్ ఓ.యస్.నెం.129/2012
పల్లపాటి మాలకొండయ్య (డైడ్) వగైరా .... పిటీషనుర్లు/వాదులు
వర్సెస్
కొలిపాకుల బాల వెంకట తానాజీ (డైడ్) వగైరా ....రెస్పాండెంట్లు/ప్రతివాదులు
నోటీసు
1. కొలిపాకుల అరుణ, భర్త లేటు బాల వెంకట తానాజీ
2. కొలిపాకుల బాల వెంకట అమర్‌నాథ్, తండ్రి లేటు బాల వెంకట తానాజీ
3. కొలిపాకులు బాల వెంకట రవికుమార్, తండ్రి లేటు బాల వెంకట తానాజీ
4. కొలిపాకులు బాల వెంకట జయరామ్, తండ్రి లేటు బాల వెంకట తానాజీ
డోరు నెం. 9-63-80, కొత్తపేట, హమీద్ స్ట్రీట్, విజయవాడ, పిన్: 520001
పై దావాలోని పిటీషన్లలో మీకు పలు పర్యాయములు నోటీసులు పంపినను, మీరు ముట్టనందున, ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయనదేమనగా, తేది. **29-11-2024న ఉదయం గం.10-30ని॥లకు**, మీరు గాని, మీ అడ్వొకేటు/ మీ కొలిపాకుల బాలవెంకట తానాజీ మరియు కొలిపాకుల బాల వెంకట జగదీష్ గార్ల అడ్వొకేటు శ్రీ కరవది రాఘవరావు ద్వారా గాని, శ్రీ కోర్టు వారి ముందు హాజరై ఆక్షేపణలు/ అభ్యంతరములు తెలియజేసుకొనగలరు. లేనిచో, మీ పరోక్షమున విచారణ జరుగునని శ్రీ కోర్టువారి ఉత్తర్వులకు మీరు బాధ్యులగుదురని రూఢీగా తెలియజేయడమైనది.
// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //
పత్తిపాటి రామమూర్తి
పిటిషనర్ల తరుపున అడ్వొకేటు,
ఒంగోలు, పిన్:523001
ఒంగోలు, తేది. 24-10-2024

మహారాజ శ్రీ VII అడిషనల్ డిస్ట్రిక్టు జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెం. 378/2021 యిన్ ఐ.ఏ.నెం. 952/2018
యిన్ ఓ.యస్.నెం.129/2012
పల్లపాటి మాలకొండయ్య (డైడ్) వగైరా .... పిటీషనుర్లు/వాదులు
వర్సెస్
కొలిపాకుల బాల వెంకట తానాజీ (డైడ్) వగైరా ....రెస్పాండెంట్లు/ప్రతివాదులు
నోటీసు
1. కొలిపాకుల అరుణ, భర్త లేటు బాల వెంకట తానాజీ
2. కొలిపాకుల బాల వెంకట అమర్‌నాథ్, తండ్రి లేటు బాల వెంకట తానాజీ
3. కొలిపాకులు బాల వెంకట రవికుమార్, తండ్రి లేటు బాల వెంకట తానాజీ
4. కొలిపాకులు బాల వెంకట జయరామ్, తండ్రి లేటు బాల వెంకట తానాజీ
డోరు నెం. 9-63-80, కొత్తపేట, హమీద్ స్ట్రీట్, విజయవాడ, పిన్: 520001
పై దావాలోని పిటీషన్లలో మీకు పలు పర్యాయములు నోటీసులు పంపినను, మీరు ముట్టనందున, ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయనదేమనగా, తేది. **29-11-2024న ఉదయం గం.10-30ని॥లకు**, మీరు గాని, మీ అడ్వొకేటు/ మీ కొలిపాకుల బాలవెంకట తానాజీ మరియు కొలిపాకుల బాల వెంకట జగదీష్ గార్ల అడ్వొకేటు శ్రీ కరవది రాఘవరావు ద్వారా గాని, శ్రీ కోర్టు వారి ముందు హాజరై ఆక్షేపణలు/ అభ్యంతరములు తెలియజేసుకొనగలరు. లేనిచో, మీ పరోక్షమున విచారణ జరుగునని శ్రీ కోర్టువారి ఉత్తర్వులకు మీరు బాధ్యులగుదురని రూఢీగా తెలియజేయడమైనది.
// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //
పత్తిపాటి రామమూర్తి
పిటిషనర్ల తరుపున అడ్వొకేటు,
ఒంగోలు, పిన్:523001
ఒంగోలు, తేది. 24-10-2024

ఓటర్ల జాబితాకు సహకరించాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు పక్కాగా చేయాలని జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు, రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి, మత్స్యశాఖ కార్యదర్శి ముదావతు ఎం. నాయక్ బి ఎల్ లకు సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా నగరానికి విచ్చేసిన ఓటర్ల జాబితా పరిశీలకులు కలెక్టరేట్‌లో ఎన్నికల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. నగరంలోని పాండురంగ స్వామి ఉన్నత పాఠశాలలో 42 నుండి 45 వరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పరిశీలకులు ఓటర్ల దరఖాస్తుల స్వీకరణ, నమోదు తదితర వివరాలను బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓ మొబైల్ యాప్ ఉందని, అందులో లాగిన్ అయి ఓటర్ నమోదు చేస్తామని వారు పరిశీలకులకు వివరించారు. ఆఫ్లైన్ దరఖాస్తుల కంటే ఆన్లైన్ దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. ఓటర్ల నుండి ఆధార్ కార్డు తీసుకుంటున్నారా లేదా అని విచారించి డూప్లికేట్ ఓటర్లను ఎలా గుర్తిస్తున్నారని ఆరా తీశారు. ఆధార్ కార్డులు అందరూ ఇవ్వడం లేదని, ఇంటిపేరు, చిరునామ ఆధారంగా డూప్లికేట్ ఓటర్లను గుర్తించి తొలగిస్తున్నామని, అలాగే చనిపోయిన ఓటర్లను కూడా తొలగిస్తున్నామని బిఎల్వోలు పరిశీలకులకు వివరించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పరిశీలకుల వెంట జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ, మచిలీపట్నం ఆర్డీఓ కె. స్వాతి, తహసీల్దార్ మధుసూదన్, బిఎల్వోలు పవన్ కుమార్, రమ్య, శివరామకృష్ణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. పటిష్టమైన ఓటర్ల జాబితా తయారీకి అందరూ సహకరించాలని జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు ముదావత్ ఎం. నాయక్ రాజకీయ పార్టీల ప్రతినిదులను కోరారు. కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశ మందిరంలో జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు, రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి, మత్స్యశాఖ కార్యదర్శి ఎం.నాయక్ శజిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మలతో ఓటర్ల జాబితా తయారీపై వివిద రాజకీయ పార్టీల ప్రతినిదులు, ఎన్నికల అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటర్ల జాబితా కీలకమని అది పటిష్టంగా ఉన్నపుడే ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా జరుగుతాయన్నారు. ముఖ్యంగా ఓటర్ల జాబితాలో మృతి చెందిన ఓటర్లను, శాశ్వతంగా వలస పోయిన ఓటర్లను తొలగించి సరైన జాబితాను తయారు చేయవలసి ఉంటుందని, ఓటర్ల జాబితాలో ఫోటోల నాణ్యత పరంగా బాగుండాలని, ఇందుకోసం బాగా కనిపిస్తున్న ఫోటోలను సేకరించాల్సి ఉంటుందన్నారు. ఓటరుకు ఒక ఓటు మాత్రమే ఉండాలని డూప్లికేట్ లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జ్ డిఆర్ఓ శ్రీదేవి, మచిలీపట్నం, పెనమలూరు, గుడివాడ, పామర్రు, గన్నవరం నియోజక వర్గాల ఈఆర్ఓలు స్వాతి, బాల సుబ్రహ్మణ్యం, షారోన్, రమేష్‌బాబు, షాహిద్ బాబు, తెదేపా ప్రతినిదులు దిలీప్ కుమార్, వెంకన్న, ప్రసాద్, బిఎస్పీ ప్రతినిది బాలాజీ, సిపిఎం త్రతినిది శర్మ తదితరులు పాల్గొన్నారు.

వసుంధర డైమండ్ రూఫ్ 9వ వార్షికోత్సవం

విశాలాంధ్ర -విజయవాడ స్పోర్ట్స్ : బంగారు, వజ్రాభరణాల తయారీ, విక్రయాలలో కస్టమర్ల ఆదరాభిమానాలను చూరగొంటున్న సంస్థ వసుంధర డైమండ్ రూఫ్ విజయవాడ షోరూమ్ ప్రారంభించి 9 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ 9వ వార్షికోత్సవానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూంశాఖామాత్యులు వంగలపూడి అనిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా వసుందర డైమెండ్ రూఫ్ వారు విజయవాడ షోరూమ్ నందు నవంబర్ 9, 10, 11 తేదీలలో ఆభరణాల ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసారు. ఈ ఎగ్జిబిషన్ నందు 2 లక్షలు ఆపై కొనుగోలుపై బాంగారు నాణెం ఉచితంగా అదిస్తున్నారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా నిర్మల్ హృదయ్ భవన్ మరియు సీనియర్ సిటిజన్స్ ఫోరంలకు చెందిన 100 మందికి పైగా అనాధ వృద్ధులకు హెూంశాఖామాత్యులు వంగలపూడి అనిత చేతుల మీదగా హెల్త్కేర్డను అందించారు. అనంతరం హెూంశాఖామాత్యులు అనిత మాట్లాడుతూ కేవలం వ్యాపార దృష్టితోనే కాకుండా సామాజిక దృక్పదంతో ఇటువంటి సేవలను అందిస్తున్న వసుంధర జ్యూయలర్స్ యాజమాన్యాన్ని అభినందించారు. తమ కంపెనీ కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, అందులో భాగంగా ఈరోజు తమ విజయవాడ షోరూమ్ 9వ వార్షికోత్సవం సందర్భంగా 100కు పైగా వృద్ధులకు ఆరోగ్య సంరక్షణ కొరకు హెల్త్ కార్డులను ఇవ్వడం జరిగిందని తెలిపారు.

చంద్రబాబుతోనే ఎస్సీ వర్గీకరణ



విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు ఒక ప్రటకనలో పేర్కొన్నారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాబోతున్న నేపధ్యం లో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ పై సుప్రీం కోర్ట్ తీర్పునుసరించి ఎస్సీ వర్గీకరణ అమలు కార్యచరణ త్వరగతిన రానున్న ఉద్యోగ నోటిఫికేషన్లో నష్టపోకుండా అమలు చేయాలని సీఎం చంద్రబాబు ను కలిసి విజ్ఞప్తి చేసారని పేర్కొన్నారు. గతంలో ఎస్సీ వర్గీకరణ చంద్రబాబు అమలు చేయబట్టే మాదిగ ఉపకులాకు 25 వేల ఉద్యోగాలు వచ్చాయని జరిగిన ఎన్నికల్లో 29 రిజర్వాడు సీట్లకు గాను సగం సీట్లు మాదిగలకు కేటాయించినందుకు చంద్రబాబు కు మాదిగలు కృతజ్ఞత యాత్ర ఆగస్టు 16వ తేదీన హిందూపురం నుండి ఇచ్ఛాపురం వరకు చేపట్టామని చెప్పారు. ముగింపు సభ డిసెంబర్ 10న చలో విజయవాడకు పిలుపునిచ్చారని తెలియచేసారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చెరుకూరి కిరణ్, రాష్ట్ర నాయకులు లాక్కెపోగు కృష్ణ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ: జూబిలీ ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం 11 కేవీ ఆల్ ఇండియా రేడియో ఫీడర్ పరిధిలోని విద్యుత్ మరమ్మత్తులు, నిర్వహణ నిమిత్తం ఆదివారం ఉదయం 8 నుంచి 11:00 గంటల వరకూ వివిధ ప్రాంతాల విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏపీసీపీడీసీఎల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీరు పి. రవీంద్రబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపి వేయు ప్రాంతాలు: రెడ్ సర్కిల్ ఏరియా , గిరిపురం, స్టేడియం రోడ్డు, బందరు రోడ్డు, పోలీస్ కమాండ్ కంట్రోల్ ఆఫీస్ ఏరియా, ఆర్ అండ్ బి కాంప్లెక్స్, వ్యాస్ కాంప్లెక్స్, మాంటిసోరి స్కూల్ రోడ్డు, సబ్ కలెక్టర్ ఆఫీస్, పున్నమ్మ తోట, స్వగృహ ఫుడ్స్ ఏరియా, రైల్వే క్వార్టర్స్, పాస్ పోర్ట్ ఆఫీస్ ఏరియా తదితర ప్రాంతాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆ ప్రాంత విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

టౌన్ ప్లానింగ్ ఉద్యోగం కత్తిపై సాము



విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : టౌన్‌ప్లానింగ్ ఉద్యోగం కత్తిమీద సాము లాంటిదని ఏపీ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ అధ్య క్షులు వెంకటేశ్వరరావు అన్నారు. అసోసియేషన్ సర్వసభ్య సమావేశం గవర్నర్ పేటలోని ఓ ప్రైవేటు హోటల్లో జరిగింది. ఈ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ సిటీ దెవలప్మెం ట్‌లో ప్రధాన పాత్ర వహించేది ప్రణాళిక విభాగమేనని, ఇచ్ఛాపురం నుంచి చిత్తూరు వరకు రోడ్లు వెడల్పు చేసేది ప్రణాళిక విభాగమేనన్నారు. భవన యజమానులకు నష్టపరిహారం టీడీఆర్ బాండ్లు అందించటంతో పాటు నగరాలు, పట్టణాల అభివృద్ధిలో ప్రణాళిక విభాగానిదే కీలక బాధ్యతన్నారు. సంఘం ఉద్యోగులు అందరికీ భరోసా ఇస్తుందని, ఉద్యోగులు ఎదుర్కొంటున్న కేసులు-డీపీఎంఎస్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు. రాష్ట్రంలో ప్రణాళిక విభాగం మరింత సమర్ధవంతంగా పని చేయాలని, సమస్యలు ఎదురైనా పనిచేయాలన్నారు. అసోసియేషన్ జోనల్ అధ్యక్షులు వసీం బేగ్ మాట్లాడుతూ ఎన్ఫోర్స్మెంట్కు ప్రత్యేక టీంలు ఏర్పడాలని, ప్లానింగ్ సెక్రటరీలను కూడా కలుపుకోవాలని పేర్కొన్నారు. రోడ్ల విస్తరణలో కొన్ని సార్లు ప్రైవేటు కేసులు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మోహన్‌బాబు, ట్రెజరర్ కృష్ణా, రాజ్యలక్ష్మి, ఏపీవో పి.నాయుడు, సీఆర్డీఏ టీపీవో శైలజ, సంజీవ్ రత్నకుమార్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రాంతీయ పరిశ్రమల అభివృద్ధికి మరో అడుగు

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రాంతీయ పరిశ్రమ అభివృద్ధికి మరొక ముఖ్యమైన అడుగు పడిందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నితేష్ రంజన్ అన్నారు. శనివారం పోతే పల్లి గ్రామం జ్యువలరీ పార్కులో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మచిలీపట్నం ప్రాంతం ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ క్లస్టర్ అవుట్ రీచ్ ప్రోగ్రామ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి, ఎంఎస్ఎంఈలు (మైక్రో, స్మాల్, అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్) అభివృద్ధికి మద్దతునందించేలా ప్రముఖులు, వ్యాపారవేత్తలు, పరిధి వ్యాపార వేత్తలను ఒకే వేదికపైకి తీసుకురావడంలో విజయవంత మైందన్నారు. ప్రస్తుత పథకాలపై అభిప్రాయాలను పంచుకుని, ఎంఎస్ఎంఈల అభివృద్ధిని సులభతరం చేయడానికి తగిన సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జోనల్ హెడ్ సి వి ఎన్ భాస్కర్ రావు, రీజినల్ హెడ్ వెంకటరావు, జనరల్ మేనేజర్ వేమూరు చంద్రమౌళి, ఆర్ వెంకట్రావు, పీవీ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

స్పందన కొరవడిన ప్రత్యేక సంక్షిప్త సవరణ

విశాలాంధ్ర-కూచిపూడి : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రెండు రోజులు నిర్వహించే ఫోటో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమానికి శనివారంస్పందన కొరవడింది. దీనికి సంబంధించి గ్రామాలలో ఏ విధమైనమైకు ప్రచారం నిర్వహించకపోవడంతో ఈ కార్యక్రమం పోలింగ్ కేంద్ర అధికారులకు మాత్రమే పరిమితం కావటం గమనార్హం. కొన్నిచోట్ల పోలింగ్ కేంద్రాల్లో ఉన్నట్లుగా పలువురు ఫోటోలు తీసి పంపినట్లు తెలిసింది. మొవ్వ మండలంలో 21 గ్రామాలలో గల 54 పోలింగ్ కేంద్రాలలో ఈనెల 9, 10 తారీకులలో ప్రత్యేక క్యాంపైన్లు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశాలు దారి చేయడంతో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వేచి ఉన్న ఫలితం శూన్యం. ఈఏడాది ఏప్రిల్ లో జరిగిన ఎన్నికలకు ఇంచుమించుగా అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

మండలంలో హార్వెస్టర్‌తో వరి కోతలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలో హార్వెస్టర్ (వరి కోత మిషన్) ద్వారా వరి కోతలు శనివారం ప్రారంభించారు. ఈ విషయమై మండల కేంద్రమైన పెదపారుపూడిలో అడుసుమిల్లి శ్రీనివాస్ తెలంగాణ బీబీటి రకమును తన 15 ఎకరాల పొలంలో నాటు వేశారు. అది నాలుగు మాసములకే వరి కోతకు వచ్చినట్లు ఆయన తెలిపారు. పునుకొల్లు బెనర్జీ బీబీటి వరి రకం తన రెండు ఎకరాల పొలంలో నాటు వేశారు. చెరుకూరి అరవింద్ 10 61 వరి రకమును తన రెండు ఎకరాల్లో నాటు వేశారు. నాటు వేసిన వరి కోతకు రావటంతో పై రైతులు హార్వెస్టర్ ద్వారా కోత కోసి ట్రాక్టర్ పై ఇళ్లకు తరలిస్తున్నారు.

పార్టీలో పని చేసే వ్యక్తులకు ప్రత్యేక గుర్తింపు

విశాలాంధ్ర-పెదపారుపూడి : టీడీపీలో పనిచేసే వ్యక్తులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే వర్లకుమార్ రాజ శనివారం అన్నారు. పామర్రు నియోజకవర్గంలో తోట్లవల్లూరు గ్రామానికి చెందిన వీరంకి గురుమూర్తి పార్టీ ప్రతిపక్షంలో ఉండంగా అనేక ఇబ్బందులు పడిన సీనియర్ టిడిపి నాయకుడని అన్నారు. ఎంతో నమ్మకమైన వీరంకి గురుమూర్తికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ కోసం సేవ చేసిన ఆయనను గుర్తుంచుకొని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ప్రకటించటం అభినందించవలసిన విషయమని మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, గౌడ సంఘం నాయకుడు గోళ్ల నారాయణరావు, తదితరులు చంద్రబాబును అభినందించారు.

కాపుల అభ్యున్నతి, సంక్షేమమే లక్ష్యం

విశాలాంధ్ర-మంగళగిరి : కాపుల అభ్యున్నతి, సంక్షేమమే లక్ష్యంగా జాతీయ కాపు సంఘం పనిచేస్తుందని జాతీయ కాపు సంఘం జాతీయ అధ్యక్షులు కర్ల మురళీ కృష్ణ నాయుడు అన్నారు. మంగళ గిరి రత్నాల చెరువు బైపాస్ సర్వీస్ రోడ్డు వద్ద జాతీయ కాపు సంఘం కేంద్ర కార్యాలయంను మురళీకృష్ణ నాయుడు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాపు సంఘాలకు ప్రధాన వేదికగా కార్యాలయం నిలుస్తుందన్నారు. కాపుల రిజర్వేషన్ పై కాపు సంఘాలను అన్నిటిని ఒక చోటకు తీసుకు వచ్చి, 7 శాతం రిజర్వేషన్ అమలుచేసేవిధంగా కూటమి ప్రభు త్వం దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు. కాపు కార్పొ రేషన్‌కు రూ.15 వేల కోట్లు ఇస్తామని ఎన్నికల ప్రచా రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారని గుర్తు చేశారు. నిరుపేద కాపుల అభ్యున్నతికి కూటమి ప్రభు త్వం కాపు కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలని కోరారు. అమరావతి రాజధానిలో కాపులకు 5 ఎకరాలు భూమిని ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ కాపు సంఘం గౌరవ అధ్యక్షులు తోట సాంబశివరావు, మహిళా అధ్యక్షురాలు ముద్రగడ్డ కాంతి, ఆకుల జయసత్య, యడ్ల సాయికృష్ణ, పోరు మామిళ్ల ఈశ్వర్, కూనపురెడ్డి రమేష్, యర్రంశెట్టి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌ను కలిసిన ఖలీలుద్దీన్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా మౌలానా ముస్తాక్ అహ్మద్ నియమితులు వ్వడం హర్షణీయమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్ అన్నారు. ఈ మేరకు శనివారం మౌలానా ముస్తాక్ అహ్మద్‌ను కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. టీడీపీ పార్టీలో క్రియాశీలక పాత్రపోషిస్తూ మైనారిటీలందరినీ ఏకత్రాటిపై తీసుకువచ్చిన ఘనత మౌలానా ముస్తాక్ అహ్మద్‌కు దక్కుతుందని అన్నారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పేద మైనారిటీ వర్గాలకు ఉపయోగ పడే విధంగా మౌలానా ముస్తాక్ అహ్మద్ కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలి : కాంగ్రెస్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విద్యుత్ బిల్లులపై పెంచిన సర్దుబాటు చార్జీలను వెంటనే రద్దు చేయా లని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డిమాండ్ చేశాయి. రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నల్లచెరువు వద్ద ఉన్న గుంటూరు జిల్లా ఎలక్ట్రికల్ కార్యాలయం ఎదుట శుక్రవారం పార్టీ శ్రేణులు నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు లింగంశెట్టి ఈశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, పార్టీ నాయకులు గద్దం పాల్ విజయ్ కుమార్, అడుసుమల్లి శ్రీనివాసరావు, కంతేటి యలమంద, పాకనాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రియాశీలక సభ్యత్వానికి ప్రజాదరణ

విశాలాంధ్ర-తాడికొండ : బీజేపీ చేపడుతున్న క్రియాశీలక సభ్యత్వానికి ప్రజాదరణ లభిస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు మంచికలపూడి గంగాధర్ రావు తెలిపారు. మోదీ చేపట్టిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అవుతున్నాయని తెలిపారు. మండలంలో ఇప్పటికే 2500 సభ్యత్వం పూర్తి అయిందని తెలిపారు. కొత్తూరు వెంకట సుబ్బారావు, షేక్ బిలాల్, మాడుగుల ప్రకాష్ రావు పాల్గొన్నారు.

కార్మికులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించండి

- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థలో పని చేస్తున్న ఆప్కాస్ కార్మికులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి, కార్మికుల కుటుంబాలను వడ్డీ వ్యాపారుల నుంచి కాపాడాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు. స్థానిక శారదా కాలనీ మచ్చర్ పాయింట్ వద్ద మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ గుంటూరు నగర జనాభా పెరుగుదలకు అనుకూలంగా కార్మికుల సంఖ్యను పెంపుదల చేసి నగర పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, కార్మికులపై పనిభారాన్ని తగ్గించాలన్నారు. అనేక సంవత్సరాలుగా బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న వారిని ఆప్కాస్‌లో రెగ్యులర్ వర్కర్లుగా కొనసాగించాలని కోరారు. కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, పీఎఫ్, ఈఎస్ఐలో తప్పులు ఉండటం వల్ల కార్మికులకు నష్టం కలుగుతుందని వాటిని వెంటనే సరిచేయించి కార్మికులకు మేలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆప్కాస్ కార్మికులకు బట్టలు, సబ్బులు, నూనెలు, టవల్స్ నగరపాలక సంస్థ ద్వారా పర్మినెంట్ కార్మికుల వలే ఇప్పించాలని అన్నారు. ఆయా సమస్యలను గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం రాత్రి జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో గుంటూరు తూర్పు, పశ్చిమ శాసనసభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్, గళ్లా మాధవి, ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు. తగిన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు మాల్యాద్రి తెలియజేశారు.

సకురా సైన్స్ ప్రాజెక్ట్-2024కు విజ్ఞాన్స్ అధ్యాపకులు ఎంపిక

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన ఇద్దరు అధ్యాపకులు జపాన్‌లోని సకురా సైన్స్ ప్రాజెక్ట్- 2024కు ఎంపికయ్యారని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. వర్సిటీలోని బయోటెక్నాలజీ డిపార్ట్ మెంట్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎస్ఎస్ సంపత్ కుమార్, డాక్టర్ చింతగుంట అంజని దేవిలు జపాన్ దేశం టోక్యోలోని జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజెన్సీ (జేఎస్టీ) ఏడు రోజుల పాటు యూనివర్సిటీ ఆఫ్ మియజాకీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'సకురా ప్రాజెక్ట్-2024'కు ఎంపిక య్యారని తెలియ జేసారు. నవంబర్ 10 నుంచి 16 వరకు జపాన్‌లోని యూని వర్సిటీ ఆఫ్ మియజాకీలో నిర్వహించే ఈ కార్యక్ర మానికి భారత దేశం అంతటా కేవలం 12 మందిని మాత్రమే ఎంపిక చేస్తే అందులో ఇద్దరు విజ్ఞాన్స్ యూని వర్సిటీ నుంచి ఎంపికవ్వడం హర్షనీయమన్నారు. తమ యూనివర్సిటీకి చెందిన అధ్యాపకులు బయోటెక్నాలజీ రంగంలో వినూత్న పరిశోధనలను అభివృద్ధి చేయ డంతో పాటు పరిశోధనల ప్రాధాన్యత ఆధారంగా చేసుకుని ఈ ప్రాజెక్ట్‌కు ఎంపికయ్యారని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌లో పాల్గొనడం వలన భారతీయ ప్రతినిధుల బృందం అక్కడి ప్రముఖ నిపుణులతో సంభాషించడానికి, అత్యాధునిక ప్రయోగ శాల పద్ధతులను గమ నించడానికి, బయోటెక్నాలజీ పరిశోధనలో కొత్త మార్గాలను అన్వేషి ంచడానికి ఒక చక్కటి అవకాశమన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు ఎంపికైన అధ్యాప కులను వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి. నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ అభినందించారు.

18 సంవత్సరాలు నిండిన యువత ఓటు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-దాచేపల్లి: 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేయాలని తహశీల్దార్ కుటుంబరావు కోరారు. నగర పంచాయతీ సహ గ్రామీణ మండలంలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో వీఆర్వోలు, బీఎల్వోలు ఉండి అర్హులైన యువత నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఓటు సవరణలో భాగంగా మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఆయనతో పాటు వీఆర్వో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నీచ రాజకీయాలు చేయటం వైసీపీకే చెల్లింది : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సోషల్ మీడియా వేదికగా జుగుప్సాకరంగా పోస్టులు పెట్టిన వారికి మద్దతుగా వైసిపి నేతలు, గుంటూరు ఎస్పీని కలవటం చూస్తే, నిస్సుగ్గుగా నీచ రాజకీయాలు చేయటం వైసీపీకే చెల్లిందని, ప్రజలు వారిని అసహ్యించు కుంటున్నారని ఎమ్మెల్యే గళ్లా మాధవి మండిపడ్డారు. శనివారం ఆమె మాట్లా డుతూ ఎన్నికల ముందు సిట్టింగ్ ఎమ్మెల్యేలను స్థాన చలనం కల్పించి ప్రజలను మభ్య పెట్టాలన్న ఆలోచనలకు రాష్ట్ర ప్రజలు చెక్ పెట్టి అవినీతి వైసీపీ ఎమ్మెల్యే లను ఇంటికి పరిమితం చేసారన్న విషయం వైసీపీ అధినేత జగన్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు. గత వైసీపీ ప్రభుత్వం అండ చూసుకొని, ఇష్టానుసారం దోచుకొని తిని, ప్రజల మీదదౌర్జన్యాలకు పాల్పడి డబ్బుతో గెలిచేయవచ్చు పక్క నియోజకవర్గంలో మన అవినీతి దౌర్జన్యాలు తెలియవు అనే అవివేకంతో పోటీ చేసిన ఎమ్మెల్యేలకు ప్రజలు ఇచ్చిన తీర్పుతో తత్వం బోధపడిందని విమర్శించారు.

బజాజ్ ఫ్రీడం ఈ బైక్ విడుదల

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక శ్రీ సిద్ది వినాయక బజాజ్, అమరావతి రోడ్ షోరూమ్ నందు, బజాజ్ ఆటో లిమిటెడ్ పూనే వారిచే తయారుచేయబడిన ఫ్రీడం 125 సిసి పెట్రోల్ కం సిఎన్జీ ఆప్షన్లతో లభ్యమయ్యే ఈ బైక్‌ను ఆటోనగర్ ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ జె.శివరాం ప్రసాద్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి శనివారం మార్కెట్‌లో లాంచనంగా విడుదల చేశారు. బజాజ్ కంపెనీ వారు ఎప్పటికప్పుడు మార్కెట్ అభిరుచికి అనుగుణంగా బైక్‌లను తయారు చేస్తుంటారని, ఇప్పుడు ఫ్రీడం 125 సీసీ వచ్చిందని, దీన్ని ఎక్కువ మంది కొనుగోలు చేసి, ఈ బైక్‌ను విజయవంతం చేయమని కోరారు. షోరూమ్ జనరల్ మేనేజర్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ ఫ్రీడం 125 సిసి డ్రం, ఎన్ఈడి మరియు డిస్క్ ఎన్ఈడిలతో లభ్యమవుతున్నందని చెప్పారు. టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామకృష్ణ, జుబేర్ మేస్త్రి, షోరూం టీం లీడర్ యోగేంద్ర పాల్గొన్నారు.

కోడిపందేలపై పోలీసుల దాడి

విశాలాంధ్ర-అమరావతి : సత్తెనపల్లి డీఎస్పీ హనుమ ంతరావు ఆదేశాల మేరకు అమరావతి సీఐ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన అమరావతి చివర ప్రాంతంలో కోడిపందాలు ఆడుతున్న సమాచారాన్ని అందు కున్న అమరావతి ఎస్సై కె.రాజశేఖర్ ఆధ్వర్యంలో అమరా వతి పోలీస్ సిబ్బందితో వెళ్లి వారిపై దాడి చేయగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న లక్షా రెండు వేల రూపాయలతో పాటు 20 కోడి కత్తులు రెండు పందెం కోళ్లను స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వీరిని సత్తెనపల్లి కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు.

మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిలర్ రమణరావు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - వినుకొండ : మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిలర్ పదవి బాధ్యతలు తీసుకున్న లాయర్ నక్క రమణరావు స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు జనసేన పార్టీ తరపున లీగల్ సెల్ విభాగంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిలర్ పదవి బాధ్యతల్ని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, వినుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్, వినుకొండ ఎమ్మెల్సీ అభ్యర్థి పరిశీలకుడు భూపతి రావు చేతుల మీదుగా జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి నక్క రమణ రావుకి పదవీ బాధ్యతలు అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దరంగా ఉండా లని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు షేక్ కరీం అన్నారు. డ్రగ్స్ వద్దు.. చదువే ముద్దు.. అంటూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో యాంటి డ్రగ్స్ అవేర్నెస్ క్యాంపెయినింగ్ ర్యాలీ శుక్రవారం నిర్వ హించారు. స్థానిక పాత బస్టాండ్ టైటానిక్ షోరూమ్ నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వరకు జరిగిన ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నేషనల్ సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్‌యూఐ ఇన్‌చార్జ్ రాజీవ్ గాంధీ, మాజీ ఎమ్మెల్యేలు షేక్ మస్తాన్ వలి, లింగంశెట్టి ఈశ్వర్‌రావు, డీసీసీ అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీపతి ప్రకాశం, డాక్టర్ షమా సుల్తానా, ఏసు బాబు, సలాం, రాజు, జాని తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ అథ్లెటిక్స్‌కు 'బీసీ వెల్ఫేర్ విద్యార్థులు

విశాలాంధ్ర - వినుకొండ : ఈ నెల 5,6 తేదీలలో జరిగిన ఏలూరు జిల్లా తాడేపల్లి గూడెం రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14 విభాగంలో అథ్లెటిక్స్ జరిగాయి. బిసి బాలుర హాస్టల్ విద్యార్థి బి. జాషువా 100 మీటర్ పరుగు పందెం లో మూడవ స్థానం లో గెలు పొంది ఈనెల జార్ఖండ్ లు జరిగే స్కూల్ గేమ్స్ నేషనల్ మీట్ లో 4%%100 మీటర్స్ రిలేటీమ్‌లో పాల్గొంటాడని హాస్టల్ వార్డెన్ కృపావతి తెలియజేశారు. అదేవిధంగా బి. హర్ష శ్రీకాకుళం జిల్లా అండర్ 17 విభాగంలో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ లో 100 మీటర్స్, 200 మీటర్స్ లో నాలగవ స్థానం లో ,ఏ. వెంకట రెడ్డి సిరిపురంలో జరిగిన జిల్లా స్థాయి 200 మీటర్ల పరుగు పందెం పోటీ లలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నాదని వార్డెన్ కృపావతి తెలిపారు. ఈ సందర్భంగా హాస్టల్లో ఏర్పాటు చేసినటువంటి అభినందన సభలో ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి యా. చంద్రజిత్ యాదవ్ గారు రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి యస్.కే జాని, తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు సంతోష్ హజారై గెలుపొందిన విద్యార్థులకు, అథ్లెటిక్ కోచ్ డి. అశోక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సరైన ఔషధ వినియోగం ద్వారా హాస్పిటల్ వ్యయాన్ని తగ్గించి, రోగులకి తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స అందించ వచ్చునని యూఎస్ఏ-ఓహాయోలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లే ప్రొఫెసర్ ఎం.చంద్రశేఖర్ అన్నారు. విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాల లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మసీ ప్రాక్టీస్, యూఎస్ఏలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లే, యూఎస్ఏలోని అవినిడ ఇన్నోవేషన్స్‌ల సంయుక్త ఆధ్వర్యంలో 'క్లినికల్ ఫార్మసీ ప్రాక్టిస్ అండ్ రీసెర్చ్' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్ ఘనంగా ముగిసింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ క్లినికల్ ఫార్మసీ అనేది వైద్య రంగంలో రోగులకు సమర్ధవంతమైన ఔషధ చికిత్స అందించడంలో సహకరిస్తుందన్నారు. ఫార్మసిస్టులు వైద్యులతో కలిసి పనిచేస్తూ, రోగులకు సరైన మందులు, సరైన మోతాదు, సరైన చికిత్స అందించడంలో కీలక పాత్ర పోషిస్తారని వెల్లడించారు. క్లినికల్ ఫార్మసీ సేవలు వైద్యరంగంలో రోగుల ఆరోగ్యపరంగా మంచి ఫలితాలు సాధించడానికి దోహదపడతాయన్నారు. ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అధ్యాపక సిబ్బంది,పాల్గొన్నారు.

నేడు గుంటూరులో పాక్షికంగా తాగునీటి సరఫరా

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగరానికి తాగునీరు సరఫరా చేసే ప్రధాన పంపింగ్ కేంద్రాలైన ఉండవల్లి, తక్కెళ్ళపాడు ప్లాంట్ల వద్ద శనివారం విద్యుత్ మరమ్మతుల వలన విద్యుత్ సరఫరాలో ఆటంకం ఏర్పడినందున ఈ నెల 10వ తేదిన నగరంలో తాగు నీటి సరఫరా పాక్షికంగా జరుగుతుందని నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ నాగమల్లేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు నగరానికి కృష్ణాబ్యారేజీ వద్ద ఉండవల్లి పంపింగ్ కేంద్రం నుంచి మంగళగిరి పంపింగ్ ద్వారా తక్కెళ్ళపాడు పంపింగ్ కేంద్రాలకు ముడినీటి సరఫరా జరుగుతుందని, తక్కెళ్ళపాడు పంపింగ్ కేంద్రం వద్ద ముడి నీరు శుద్ధి చేయబడి నగరంలోని అన్ని రిజర్వాయర్లకు తాగు నీరు సరఫరా చేయబడుతుందన్నారు. విద్యుత్ అంతరా యం వలన తాగునీటి సరఫరాలో ఆటంకం ఏర్పడినందు న నగరంలోని రిజర్వాయర్ల నుంచి తాగునీటి సరఫరా ఆది వారం పాక్షికంగా జరుగుతుందని తెలిపారు. అసౌకర్యా నికి ప్రజలు నగరపాలక సంస్థకు సహకరించాలని, ఆది వారం సాయంత్రం నుంచి తాగునీటి సరఫరా యధావిధిగా జరుగుతుందన్నారు.

సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే సహించం : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర- తెనాలి : రెండో శనివారం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించినప్పటికి కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ సెక్టార్లకు సంబంధించిన యాజమాన్యాలు తరగతులు నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ఎఐయస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం వెంకటేష్ అన్నారు. తెనాలిలో అక్రమంగా తరగతులు నిర్వహిస్తున్న కొన్ని పాఠశాలలను, కళాశాలని ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాంకుల పేరుతో విద్యార్థులను మానసికంగా, శారీరకంగా హింసకు గురి చేస్తూ కళాశాలలో, పాఠశాలలు విచిత్ర ధోరణితో ప్రవర్తిస్తున్నాయని మండిపడ్డారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నతాధికారులకి ఎన్నిసార్లు తెలియపరచిన చలనం లేకపోవడం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడు తు న్నప్పటికి వారిలో ఎటువంటి మార్పు రాకపోవడం శోచనీయ మన్నారు. ఇలాగే గనుక కొనసాగితే భవిష్యత్తుఓ మరిన్ని ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గండు శివ, చెన్నూరి సాయి, సన్ని, జయదీప్, పండు, ప్రభాస్, అఖిల్, హేమంత్ పాల్గొన్నారు.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్‌పై చట్టం తేవాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రైవేట్ రంగంలో రిజర్వే షన్లు అమలు చేయాలని, ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంటులో చర్చ పెట్టాలని సోషలిస్ట్ జనతా కాంగ్రెస్ కూటమి జాతీయ నేత ఎల్. జై బాబు డిమాండ్ చేశారు. మంగళగిరి ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో శనివారం వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక వేత్తలతో సోషలిస్ట్ జనతా కాంగ్రెస్ కూటమి రౌండ్ టేబుల్ సమావేశం గుంటూరు జిల్లా అధ్యక్షులు పొదిలి వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎల్. జైబాబు మాట్లాడుతూ 1991 గ్లోబలైజేషన్ ఆర్థిక సంస్కం ణలు అమలు మూలంగా ప్రైవేట్ రంగం 90 శాతంకి పెరిగితే ప్రభుత్వ రంగం తగ్గి రిజర్వేషన్లు, ఉద్యోగాలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు దూరమై తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్న ందున చట్ట బద్ధత ఉన్నందున రిజర్వేషన్ అడిగే హక్కు అణగారిన వర్గాలకు ఉంద న్నారు. దేశ వ్యాప్తంగా ప్రైవేట్ రిజర్వేషన్ చట్టం చేయాలని కోరారు. ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ చల్లగాలి ఆనంద్ బాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల్లోని లక్షల కోట్లు పెట్టుబడులు కేంద్రం విత్ డ్రా చేయడం మూలంగా ఎస్సీ, ఎస్టీలు 2 లక్షల ఉద్యో గాలు కోల్పోయారని, ప్రభుత్వ రంగ సంస్థల్లో కార్పొరేట్ వ్యక్తుల చొరబాటు పెత్తనమే బ్యాంకుల్లో వనరులపై వారి పెత్తనమే చట్టసభల్లో చొరబడి ప్రజాస్వామ్య విలువలకు రాజ్యాంగం అమలుకు అడ్డుపడుతున్నారని అన్నారు. దీనిపై అన్ని జిల్లాలో సదస్సులు నిర్వహిస్తున్నామని డిసెంబర్ 6న రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. సీపీఐ నాయకులు కంచర్ల కాశయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవన్ సాగర్, సోషలిస్ట్ కూటమి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓర్సు వీర భాస్కర్, యూసఫ్ అహ్మద్, సునీల్, నవీన్, కె.గణేష్, పి.అశోక్, బండిదశావతారం, కె.జానీ, బత్తుల ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

గర్భిణీలకు పోషకాహారం పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రమైన పెదకూరపాడు, 75 తాళ్లూరు, పణిధం ప్రాథమిక సామాజిక ఆరోగ్య కేంద్రాలలో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 250 మంది బాలింతలు, గర్భిణీ స్త్రీలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించినట్లు మాగులూరి ఫౌండేషన్ చైర్మన్ ఎం.కృష్ణారావు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాగులూరి ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తున్నామని, ఎన్నారై భానుప్రకాష్ సహాయ సహకారాలతో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కమిటీ సభ్యులు కుంచనపల్లి కిరణ్ కుమార్, కొండవీటి ప్రసాదు, సరిపూడి కుమారి, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యనిపుణులు డాక్టర్ ఆదిత్య, విద్య, వెలుగొండ రెడ్డి, షేక్ అహ్మద్, ధనలక్ష్మి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు '18వ జాతీయ ఫోనో సర్జరీ సదస్సు'

- సదస్సును ప్రారంభించనున్న డాక్టర్ గార్లపాటి నందకిషోర్
- హాజరుకానున్న ఇతర రాష్ట్రాల ఈఎన్‌టీ సర్జన్లు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బ్రాడీపేటలో ఉన్న శ్రీ సత్య సాయి ఈఎన్‌టీ అండ్ మెలోడీ వాయిస్ క్లినిక్ నందు '18వ ఫోనో సర్జరీ కోర్సు..అలాగే ఆఫీస్ బేస్డ్ ల్యారీగోల్జీ 4వ జాతీయ వర్కుషాపు'ను ఆదివారం ఉదయం 8.30 గంటలకు శ్రీ సత్య సాయి ఈఎన్‌టీ అండ్ మెలోడీ క్లినిక్ గుంటూరు, ఏపీ అండ్ ఇండియా చాప్టర్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ గార్లపాటి నందకిషోర్ ప్రారంభిస్తారని ఈఎన్‌టీ సర్జన్ అండ్ కోర్సు డైరెక్టర్ డాక్టర్ వి.ఫణీంద్ర కుమార్ పేర్కొన్నారు. ఈ సదస్సు నందు ఓకల్ కార్డ్స్‌పై సర్జరీలు జూనియర్ డాక్టర్స్ చేత చేయించబడతాయన్నారు. ఈ సదస్సుకు మన రాష్ట్రం నుంచి అలాగే ఇతర రాష్ట్రాల నుంచి ఈఎన్‌టీ సర్జన్లు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం శ్రీ సత్య సాయి ఈఎన్‌టీ క్లినిక్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం వాయిస్ సర్జరీ లేదా ఫోనో సర్జరీని ఒక కోర్సులాగా నిర్వహించి యంగర్ జనరేషన్‌కి, జూనియర్ డాక్టర్లకు శిక్షణ ఇవ్వాలన్న ఉద్దేశ్యంతోనే ఈ వర్కుషాపును నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం 18వ జాతీయ ఫోనో సర్జరీ కోర్సు అని, మన దేశంలో చాలా మంది బొంగురు గొంతుతో బాధపడే వారు ఉన్నారని, బొంగురు గొంతుకు ఏర్పడిన కణుతులకి చికిత్స చేయాలంటే మత్తు మందు ఇచ్చి ఆపరేషన్ చేసి మైక్రోస్కోపీ ద్వారా తీయాల్సి ఉంటుందని, కానీ ఇప్పుడొచ్చిన లేటెస్ట్‌గా ఆఫీస్ బేస్డ్ ప్రొసీజర్ పద్దతి వచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఇటువంటి చికిత్స గురించి జూనియర్ డాక్టర్లకు తెలియజేయాలన్న ఉద్దేశ్యంతో 18వ ఫోనో సర్జరీ కోర్సును ఆఫీస్ బేస్డ్ ల్యారీగోల్జీ అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఫణీంద్రకుమార్ వెల్లడించారు.

చిల్లపల్లి కి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-తాడేపల్లి: ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మంగళగిరి జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాస్ రావుని శనివారం జనసేన పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తాడేపల్లి పట్టణ నాయకులు, వీర మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు.

Before the Hon'ble Deputy Registrar of Chits, Guntur
Dispute No. 77 / 2023
Between :
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Senior Manager, Arundel pet Branch, Guntur. ...Disputant
And
Mr.G.Victor Babu & Others ...Opponents
Opp. No.2: Mr. Mallepeddi Ravi, S/o. Kumar, D.No.4-23-293, 3rd line, Gouthaminagar, Guntur.
Opp. No.4: Mr.Shaik Mabu Subhani, S/o. Mustafa, D.No.84-25-2192, 11/3 Srinivasaraopet, Guntur.
Opp. No.7: Mr.Shaik Baji, S/o. Mastanvali, D.No.25-17-62, 8th line, Srinivasaraopet, Guntur.
Opp. No.8: Mrs. Shaik Khasimbee, W/o. Mastanvali, D.No.25-17-62, 8th line, Srinivasaraopet, Guntur.
Please take notice that the above dispute is filed against opponents for recovery of amount. The Opponent Nos.2,4,7&8 are not take the court notices from Hon'ble Deputy Registrar of chits, Guntur. Hence the suit is posted to **12-11-2024** for appearence of you before the Deputy Registrar of Chits, Guntur at **10.30 AM** by person or through an Advocate. If you are fail to attend so, the matter will be heard and decided exparte basis on the material available.
(By the Order of the Hon'ble Deputy Regidtrar of Chits, Guntur)
Foreman / Senior Branch Manager, M/s. Margadarsi Chit Fund Pvt, Ltd., Arundelpet Branch, Guntur. Cell: 9618771325

Before the Hon'ble Deputy Registrar of Chits, Guntur
Dispute No. 48 / 2023
Between :
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd., Rep. by its Senior Manager, Arundel pet Branch, Guntur. ...Disputant
And
M/s.Lakshmi Balaji Cotton Corporation & Others ...Opponents
Opp. No.1: M/s Lakshmi Balaji Cotton Corporation, Rep. by Prop., Mr. Pavuluri Lakshmi Koteswara Rao, S/o.Satya Narayana,Flat No.102, Satyavathi Homes, Main Road, S.V.N. Colony, Guntur.
Opp.No.4: Mr.Pavuluri Srinivasa Rao, S/o. Mohana Rao, Flat No.101, Devi Brundavanam Apartments, 1st. line, Devapuram, Guntur.
Opp.No.5: Mr.Pavuluri Satyanarayana, S/o.Ramachandraiah, Flat No. 201, Sunshine Apartments, NTR Colony, Chilakaluripet(PO&M), Palnadu Dist.
Please take notice that the above dispute is filed against opponents for recovery of amount. The Opponent No's. 1, 4 & 5 are not take the court notices from Hon'ble Deputy Registrar of chits, Guntur. Hence the suit is posted to **12-11-2024** for appearence of you before the Deputy Registrar of Chits, Guntur at **10.30 AM** by person or through an Advocate. If you are fail to attend so, the matter will be heard and decided exparte basis on the material available.
(By the Order of the Hon'ble Deputy Regidtrar of Chits, Guntur)
Foreman / Senior Branch Manager, M/s. Margadarsi Chit Fund Pvt, Ltd., Arundelpet Branch, Guntur. Cell: 9618771325

Before the Hon'ble Deputy Registrar of Chits, Guntur
Dispute No. 113 / 2023
Between :
M/s.Chalapathi Chit Fund(P) Ltd. Guntur Rep. by its Manager/ Foreman, Guntur. ...Disputant
And
Mr. Pattan Javed Khan and 6 Others ...Opponents
Opp.No.1: Pattan Javed Khan S/o. Abdul Usman,
Opp.No.5: Mrs.Shakeera Khan W/o.P.Javed Khan. Above Opp.1 and 5 Residing at H.No.65-11-1185, Golusu Kondalarao Nagar, 1st lane, Appolo Tyre Godown Street, Ponnuru Road, Guntur-522001.
Opp.No.6: Mr. Pattan Abdul Usman S/o. Abdul Azeez Khan, W/as. Police Constable, Emp.No.2202, O/o. Nehru Nagar, Near New Railway Station, Intigrated police Out post, Guntur-522001.
Please take notice that the above Dispute is filed against Opponents No.1, 5 and 6 of you and 4 others for Recovery of Claim Amount and the same is posted on **26-11-2024** for the Appearance of you Before the Hon'ble Deputy Registrar of chits. Guntur at **10.30 am.** If you fail on that day that day the matter will be heard and decided exparty basis on the material available.
(By the order of The Hon'ble Deputy Registrar of Chits)
M/s.Chalapathi Chit Fund(P) Ltd. Guntur Rep. by its Branch Manager

Before the Hon'ble Deputy Registrar of Chits, Guntur
Dispute No. 50 / 2023
Between :
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd., Rep. by its Senior Manager, Arundel pet Branch, Guntur. ...Disputant
And
Mr.Ch.Rajasekhara Reddy & Others ...Opponents
To:
Opp.No.5: Mr.Bommu Srinivasa Reddy, S/o. Subba Reddy, D.No.9-8-303, 7th line, Syamalanagar, Guntur.
Please take notice that the above dispute is filed against opponents for recovery of amount. The Opponent No.5 is not take the court notices from Hon'ble Deputy Registrar of chits, Guntur. Hence the suit is posted to **12-11-2024** for appearence of you before the Deputy Registrar of Chits, Guntur at **10.30 AM** by person or through an Advocate. If you are fail to attend so, the matter will be heard and decided exparte basis on the material available.
(By the Order of the Hon'ble Deputy Regidtrar of Chits, Guntur)
Foreman / Senior Branch Manager, M/s. Margadarsi Chit Fund Pvt, Ltd., Arundelpet Branch, Guntur. Cell: 9618771325

Before the Hon'ble Deputy Registrar of Chits, Guntur
Dispute No. 46 / 2023
Between :
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd., Rep. by its Senior Manager, Arundel pet Branch, Guntur. ...Disputant
And
Mr. M. Venkata Rao & Others ...Opponents
To:
OPP. No.5: Mr. Bellamkonda Suresh, S/o.Satyanarayana, D.No.7-189/3, Vijayawada Road, Amaravathi (PO&M), Palnadu Dist.
Please take notice that the above dispute is filed against opponents for recovery of amount. The Opponent No.5 is not take the court notices from Hon'ble Deputy Registrar of chits, Guntur. Hence the suit is posted to **12-11-2024** for appearence of you before the Deputy Registrar of Chits, Guntur at **10.30AM** by person or through an Advocate. If you are fail to attend so, the matter will be heard and decided exparte basis on the material available.
(By the Order of the Hon'ble Deputy Regidtrar of Chits, Guntur)
Foreman / Senior Branch Manager, M/s. Margadarsi Chit Fund Pvt, Ltd., Arundelpet Branch, Guntur. Cell: 9618771325

సాంఘిక నాటిక జైత్ర యాత్ర కన్నెగంటి నాసరయ్య పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-తెనాలి : సాంఘిక నాటకాన్ని జీవితాన్ని అర్పించిన నటుడు, దర్శకుడు, ఆర్గనైజర్, ఫోటో స్టూడియో అధినేత, సమాజసేవకుడు బుర్రకథా గాయకుడు కన్నెగంటి నాసరయ్య ప్రజల హృదయాలలో చిరస్మరణీయులని వక్తలు శ్రద్ధాంజలి ఘటించారు. తెనాలి సుల్తానాబాద్ ఆలపాటి నగర్‌లో రత్న ఫార్ట్యూన్ కళ్యాణ మండపంలో శనివారం తెలుగు నాటకరంగానికి కృషీవలుడు స్వర్గీయ నాసరయ్య శతజయంతి ప్రారంభసభ ప్రముఖ పాత్రికేయులు బి.ఎల్. నారాయణ రచించిన కృషీవలుడు పుస్తకావిష్కరణ సభ జరిగింది. సభ ప్రముఖ సినీ దర్శకులు, నిర్మాత దిలీప్‌రాజా పర్యవేక్షణలో కార్యక్రమం ప్రారంభమైంది. ప్రొఫెసర్ గుజ్జర్లమూడి కృపాచారి మాట్లాడుతూ ఎందరో కళాకారులను తీర్చిదిద్ది 5 దశాబ్దాలకు పైగా నాటక వికాసానికి నాసరయ్య చేసిన పోరాటం అభినందనీయమన్నారు. తాను ఏమీ మిగుల్చుకోకుండా జీవితాంతం నాటకరంగం కోసం కృషి చేసిన మహానటుడిగా పేర్కొన్నారు. కన్నెగంటి నాసరయ్య జైత్ర యాత్ర రచయిత, పాత్రికేయులు బి.ఎల్.నారాయణ మాట్లాడుతూ నాసరయ్య జీవితం నాటకరంగానికి అంకితమైంద న్నారు. తమ సంస్థ తెనాలి ఇంప్రెషన్స్ ప్రచురణల ద్వారా ప్రజల కోసం సమాజం కోసం కృషి చేసిన మహా భావులన గుర్తుచేస్తూ యువతరానికి పరిచయం చేయడం తమ ధ్యేయం అన్నారు. నటుడు పండిత సుబ్బా రావు మాట్లాడుతూ నాసరయ్య జనతా థియేటర్ స్థాపించి కణ్వశ్రీ రచించిన ఇదా ప్రపంచం నాటకంతో ప్రారంభించారన్నారు. ఆయన కులం లేని పిల్ల, పరివర్తన, భలే పెళ్ళి లాంటి సమాజ చైతన్య నాటకాలను ప్రదర్శించారన్నారు. న్యాయవాది దంతాల కిరణ్‌కుమార్ మాట్లాడుతూ డాక్టర్ సి.నారాయణరెడ్డి, అక్కినేని నాగేశ్వరరావు, సి.రాఘవాచారి, బొల్లిముంత శివరామకృష్ణ, సినీనటి శారద, నాటి ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు, నేటి మంత్రి నాదెండ్ల మనోహర్, ఆలపాటి రాజాల ద్వారా సన్మానాలు సత్కారాలు పొందారని చెప్పారు. సంగీత దర్శకుడు బొల్లిముంత కృష్ణ నాసరయ్య గారి జీవిత విశేషాలను వివరించారు. బి.ఎల్.నారాయణ రచించిన తెలుగు నాటకరంగ కృషీవలుడు కన్నెగంటి నాసరయ్య పుస్తకాన్ని ప్రత్తిపాడు శాసనసభ్యులు రామాంజనేయులు, పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర, సినీనటుడు నరసింహ రాజు, నటీమణులు కావ్య, కీర్తి తదితరులు ఆవిష్కరించారు. నాసరయ్య గారి తనయుడు కన్నెగంటి మధు ఆహుతులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో కళాకారులు, పాత్రికేయులు, అభిమానులు విస్తృతంగా పాల్గొన్నారు. రచయిత బి.ఎల్.నారాయణను శాలువాలతో, మెమోంటోతో ఘనంగా సన్మానించారు.

పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి

- అనవసరపు యాప్స్ రద్దు చేయాలి
- అపార్ బాధ్యతల నుండి ఉపాధ్యాయులను తప్పించాలి
- తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-వినుకొండ : 12వ పీఆర్సీ కమిషన్ నియమించి మధ్యంతర భృతి ప్రకటించాలని ఏపీటీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వినుకొండ ఏపీఎన్జీవో హోమ్‌లో జిల్లా కార్యదర్శి తమ్మిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తలు ఉద్యమ అధ్యయన తరగతులకి ముఖ్య అధితిగా పాల్గొన్న చెన్నుపాటి మంజుల మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పేరుకుపోయిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఆరు నెలల నుండి ఉపాధ్యా యులు దాచుకున్న పీఎఫ్, ఏపీజీఎల్ఐ బకాయిలు కోట్ల రూపాయలలో పేరుకుపోయానని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 11వ పీఆర్సీ బకాయిలు, 90 నెలల పెండింగ్ డి.ఏలను ఎప్పుడు విడుదల చేస్తారో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరారు. 12వ పీఆర్సీ కమిషన్ నియమించి మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. ఉపాధ్యాయుల కు పనిభారంగా మారిన యాప్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అపార్ వస్తున్న ఇబ్బందులు తొలగించి, ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏపీటీఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి పి.పాండురంగ వరప్రసాద్ మాట్లాడుతూ విద్యా రంగంలో వస్తున్న సంస్కరణలు విద్యార్థుల విద్యాభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడవన్నారు. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఐ. బి కరిక్యులమ్, బైజూస్, టోఫెల్ ఆచరణలో విఫలమయ్యాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వాటిని ఉపసంహరించుకున్నా ఏర్పరచుకున్న ఒప్పందం ప్రకారం ఆయా సంస్థలకు కోట్ల రూపాయలు చెల్లింపులు జరుగుతూనే ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం నిరంకుశం గా అమలు చేసిన జీఓ 117తో నేడు ప్రాథమిక పాఠశాలలు మూతబడే దుస్థితి ఏర్పడిందన్నారు. మునిసిపల్, కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా రేషనలైజేషన్ చేసి నూతన ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేసి పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలు జీఓ 07,08 అనుగుణంగా ప్రిపేర్ చేయాలని కోరారు. ప్రతి రోజు 62 యాప్స్ తో పాఠశాల తరగతుల ప్రారంభంలో మొదటి పీరియడ్ మొత్తం బోధన లేకుండా పోయిందని వెంటనే అనవసర యాప్స్ రద్దు చేయాలని కోరారు. మండల విద్యాశాఖాధికారి ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 3వ తేదీ వచ్చినా అక్టోబర్ నెల జీతాలు జమ కాలేదన్నారు. అన్ని సమస్యల పరిష్కారానికి ఉద్యమ, పోరాట ఆందోళనలు తప్ప మరొక మార్గం లేదన్నారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మక్కెన శ్రీనివాసరావు, ఏపీటీ ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు మహమ్మద్ ఉస్మాన్, వి.వి.రవి కుమార్, గోపి, ఎస్. కె.షరీఫ, జిల్లా కార్యదర్శి ఏపీటీఎఫ్ టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయి : ఎమ్మెల్యే జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : ఆ వెంకటేశ్వరస్వామి చల్లని చూపుతోనే రాష్ట్రం దుష్టశక్తులు, శని ప్రభావాల నుంచి తప్పించుకుని తిరిగి అభివృద్ధి పథంలో పరుగులు తీయగలుగుతోందని టీడీపీ పార్టీ వినుకొండ ఎమ్మెల్యే జీవీ అన్నారు. ఆ వెంకటేశ్వరస్వామి అండతో వినుకొండ నియోజక వర్గం, పల్నాడు జిల్లా, రాష్ట్రం, దేశం మొత్తం సర్వతోముఖా భివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. శనివారం వినుకొండ శ్రీనివాస నగర్‌లోని శ్రీ అలివేలుమంగా పద్మా వతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి కల్యాణ మహో త్సవం, పుష్పయాగం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అందరికీ ఆ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు, ఆయురారోగ్యాలు, అష్టై శ్వర్యాలు, సుఖసంతోషాలు ఇవ్వాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ సహకారంతో మరింతగా నిధులు, అవకాశాలు సాధించుకుని ముందుకు వెళదామన్నారు. త్వరలోనే తిరమల తిరుపతి దేవ స్థానం సహకారంతో రూ.3 కోట్ల వ్యయంతో వినుకొండ కొత్త కల్యాణ మండపం కట్టుకోబోతు న్నామన్నారు. నిధులు మంజూరు చేశారని, ఆరు నెలల్లో నిర్మాణం మొదలు పెడతామన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకుడు నిశ్శంకర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని గేదె మృతి

విశాలాంధ్ర-నూజెండ్ల: మండలంలోని టి. అన్నవరం గ్రామానికి చెందిన గొడుగు బ్రహ్మంకు చెందిన పాడి గేదే శనివారం గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందిందని బ్రహ్మం తెలిపారు. గేదలను రోజులాగే ఉదయం పొలానికి మేతకు తోలగా వాటిలో ఒక గేదెను గుర్తు తెలియని వాహనం గ్రామ సమీపాన ఉన్న అడ్డరోడ్డు నందు ఢీ కొట్టి వెళ్లిపోవడంతో పాడి గేదే అక్కడకక్కడే మృతి చెందిందన్నారు. చనిపోయిన పాడి గేద విలువ సుమారు రూ.60వేలు ఉంటుందని యాజమాని బ్రహ్మం తెలిపారు.

మారనున్న మాచర్ల రూపురేఖలు

విశాలాంధ్ర-మాచర్ల: నిజమైన అభివృద్ధి సీఎం చంద్రబాబు తోనే సాధ్యమని ఆ పార్టీ సీనియర్ నాయకులు గట్లకోటిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో జరుగుతున్న కొమ్మాళ్ళ కాలువ పూడికతీత పనులను పరిశీలించారు. కోటిరెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజక వర్గ అభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రత్యేక నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో త్వరలో మాచర్ల రూపురేఖలు మార నున్నాయన్నారు. అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే బ్రహ్మ రెడ్డి పనిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా పట్టణంలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రూ.42 లక్షల వ్యయంతో పట్టణంలోని ప్రధాన డ్రైనేజీ కొమ్మాళ్ళ కాలు వతో పాటు, అన్ని డ్రైనేజీలలో పూడిక తీత పనులు చేపట్టడం జరిగిందన్నారు.

కుడికాలువ రీడింగ్ విషయంలో ఉద్యోగుల మధ్య వివాదం

విశాలాంధ్ర-విజయపురిసౌత్: నాగార్జున సాగర్ కుడి కాలువ రీడింగ్ పరిశీలించే విషయంలో ఏపి-తెలంగాణ కు చెందిన ఇద్దరి ఉద్యోగుల మధ్య వివాదం శనివారం చోటుచేసుకుంది. దీనితో ఇరు రాష్ట్రల జల వనరుల శాఖ అధికారులు రంగంలోకి దిగి వివాదం సద్దుమ నిచ్చారు. ఏపీ జలవనరుల శాఖ లింగంగుట్ల ఎస్.ఈ కృష్ణమోహన్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ డ్యామ్ పై ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య ఎటువంటి జల వివాదం జరగలేదని ఏపీ జలవనరుల శాఖ ఎస్ ఈ కృష్ణమోహన్ అన్నారు. ఏపీ-తెలంగాణ రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు స్నేహపూర్వకంగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. సాగర్ కుడి కాలువ రీడింగ్ విషయంలో కమ్యూనికేషన్ గ్యాప్ వలన ఇద్దరు ఉద్యోగుల మధ్య చిన్న వివాదం చోటుచేసుకుందన్నారు. ఇద్దరు ఉద్యోగులతో మాట్లాడి సమస్య పరిష్కరించినట్లు తెలిపారు. వివాదం సద్దుమణి గిందని చిన్న విషయాన్ని ఇరు రాష్ట్రాల గొడవగా చిత్రీకరించడం మానుకోవాలన్నారు. ఎస్ఈ వెంట ఈఈ శ్రీహరి, డిఈలు లింగమూర్తి, మురళీధర్, ఏఈఈ లు ఉన్నారు.

ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా 'దేగల ప్రభాకర్'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు టీడీపీ నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ ఏపీ ఇండస్ట్రియల్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా కూటమి ప్రభుత్వం నియమించింది. దేగల ప్రభాకర్ టీడీపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తనను ఏపీ ఇండస్ట్రియల్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు, బీజేపీ ఎంపీ పురంధేశ్వరి, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దేగల ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి అంకితభావంతో పని చేసే వారికి తగిన ప్రాధాన్యత, సముచిత స్థానం దక్కుతుందనటానికి ఇదొక నిదర్శనమన్నారు. నమ్మకంతో పని చేస్తే ఎవరికైనా పదవులురావచ్చన్నారు. చంద్రబాబు నాయుదుని నమ్ముకుని పార్టీ కోసం పని చేస్తే ప్రతి ఒక్క నాయకుడికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యర్రగోపు నాగేశ్వరరావు, కొండెపు శేఖర్ యాదవ్, బీరం వెంకటేశ్వరరావు, బీరం శ్రీను, బొక్కిసం శివరాం, షేక్ హనీఫ్, మేకల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు నోటీసు
మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P.No.63/2021

దేవరపల్లి పద్మావతి అలియాస్ పద్మ మరియు ఇంకొకరు .... పిటీషనర్
వర్సెస్
ముళ్ళపూడి వెంకట సుధాకర్ రావు మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్
To 3వ రెస్పాండెంట్
మగ్బుల్ సయ్యద్, తండ్రి ఖాశిం,
యనమదల గ్రామం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు కేసులో మీరు 3వ రెస్పాండెంట్ అయియున్నారు. మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీకు చేరనందున శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం విశాలాంధ్ర డైలీ పేపరు గుంటూరు జిల్లా ఎడిషన్‌లో పబ్లికేషన్ ద్వారా మీకు తెలియపరచుటకు ఆర్డరు వేసినారు. మీరు ఈ ప్రకటనను చూసిన పిదప తేది: **25-11-2024** ఉదయం **10:30** గం॥లకు మీరు గానీ, మీ తరఫున లాయరు గానీ కోర్టువారి ఎదుట హాజరై మీకు పై తెలిపిన దావాలో అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపుకోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల మీకు ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి పై తెలిపిన దావాను కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

Panguluri Govindaiah, ADVOCATE
B.Com.,B.L.,
D.No. 37-1-383 (89), Balaji Nagar, ONGOLE,
Ph: 9246464964, 9848394222
ఒంగోలు, తేది :07-11-2024

పల్నాటి వీరనారి మంజులకు నామినేటెడ్ పదవి

విశాలాంధ్ర-రెంటచింతల: గత ఎన్నికల వేళ పల్నాట జరిగిన హింసాత్మక ఘటనల్లో వైసీపీ మూకల అరాచకా లకు ఎదురెడ్డి నిలిచి తీవ్రంగా గాయపడిన రెంటాల గ్రామానికి చెందిన టీడీపీ మహిళ నేత చేరెడ్డి మంజులకు ఏపీ శిల్పారామం ఆర్ట్స్ క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ చైర్మన్ పదవీ నియామకం ఉత్తర్వులు జారీ చేస్తూ కూటమి ప్రభుత్వం శనివారం నామినేటెడ్ పదవుల ప్రకటన విడు దల చేసింది. గత సార్వత్రిక ఎన్నికల పోలింగ్ వేళ సమస్యాత్మక రెంటాల గ్రామంలో వైసీపీ రిగ్గింగ్‌ను అడ్డుకు నేందుకు టీడీపీ ఏజెంట్‌గా కూర్చునేందుకు వెళుతున్న క్రమంలో వైసీపీ వర్గీయుల దాడిలో గొడ్డలి వేటుకు తల నుదుటిపై తీవ్ర గాయమై రక్తమోడుతున్నా చలించక పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఏజెంట్‌గా కూర్చున్న చేరెడ్డి మంజుల ప్రదర్శించిన తెగువ, ధైర్యం నాడు చర్చనీయాం శమై వీరనారిగా టీడీపీ అధినేతల దృష్టిలో పడింది. ఆ గ్రామంలో ఏజెంట్లుగా కూర్చోవడానికి మగవారు తటపాయిస్తున్న నేపథ్యంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి నియోజకవర్గ వర్గ చరిత్రలోనే అధిక మెజారిటీ సాధించడంలో నాడు టీడీపీ మహిళా కార్యకర్త మంజుల చూపిన తెగువ కీలకం. పార్టీ కోసం ప్రాణాలర్పించే కార్యకర్తలకు పార్టీ సముచిత గౌరవం కల్పిస్తుందంటానికి ఇదొక ఉదాహరణ అని మండల టీడీపీ అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, గొంటు సుమంత్ రెడ్డి, సీనియర్ నేత దండే శివయ్య పేర్కొన్నారు.

విశాలాంధ్ర

చిన్నారులపై అఘాయిత్యాలను పక్కదారి పట్టించేదుకే

"వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తల అరెస్ట్"

- ఎస్పీకి వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలను పక్కదారి పట్టించడానికి కూటమి ప్రభుత్వం వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్ట్ చేస్తుందని మాజీమంత్రి, వైసీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త షేక్.నూరి ఫాతిమా ఆగ్రహం వ్యక్తంచేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ నాయకులు సోషల్ మీడియా ద్వారా తమపై ఎన్ని అభ్యంతకర పోస్టులు పెట్టినా తాము క్షమించి వదిలేశామ న్నారు. కానీ టీడీపీ నేతలు చేస్తున్న అరాచకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తుంటే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ సోషల్ మీడియా విభాగంపై అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండిస్తూ.. గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఎస్.సతీష్ కుమార్‌ను అంబటి రాంబాబు, గుంటూరు పల్నాడు జిల్లాల పార్లమెంటు పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, నూరి ఫాతిమాతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు, నూరి ఫాతిమా వైసీపీ నేతలపై ఎల్లో సోషల్ మీడియా పెడుతున్న తప్పుడు పోస్టులు గురించి ఎస్పీకి వివరించారు. కార్యక్రమంలో మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ నిమ్మకాయల రాజ నారా యణ, సమన్వయకర్తలు అంబటి మురళీ, దొంతిరెడ్డి వేమారెడ్డి, తూర్పు కార్పొరేటర్లు అంబేద్కర్, మెహమూద్, అగ్గిపెట్టి రాజు, వైసీపీ నాయకులు పునూరి నాగేశ్వరరావు, మర్రి సత్యం, రాజ్యలత పాల్గొన్నారు.

గేమ్ చేంజర్ ట్రైలర్ విడుదల

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సామాజిక స్పృహ కలిగిన చిత్రాలను తీయటంలో విశిష్ట ప్రతిభ కలిగిన దర్శ కుడు శంకర్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కలయికలో సంక్రాంతికి వస్తున్న గేమ్ చేంజర్ సినిమా దక్షిణ భారత చలన చిత్ర పరిశ్రమలో సరికొత్త రికార్డులు సృష్టిస్తుందని జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. నిర్మాత దిల్ రాజు నిర్మించిన గేమ్ చేంజర్ సినిమా ట్రైలర్‌ను శనివారం స్థానిక భాస్కర్ డీలక్స్‌లో అభిమా నులు మధ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ అతి తక్కువ సినిమాలతోనే ప్రపంచ స్థాయిలో తెలుగుజాతికి గొప్ప ఖ్యాతిని తీసుకువచ్చిన ఏకైక నటుడు రామ్ చరణ్ అన్నారు. అభిమానులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చుతూ వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో సీనియర్ అభి మానులు సుధాకర్ రెడ్డి, గిడుతూరి సత్యం, మేకల సత్యనారా యణ, డాక్టర్ సతీష్, బందెల నవీన్, శంతన్, ఇమ్మడి నవీన్, నాగేంద్రబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

తంగెడ మేజర్‌లోని మైనరు కాల్వకు మరమ్మత్తులు



విశాలాంధ్ర-దాచేపల్లి: తంగెడ మేజర్ నుంచి కేసానపల్లికి వచ్చే మైనరు కాల్వను శనివారం టీడీపీ నాయకులు బాగు చేయిం చారు. దాదాపు 1200 ఎకరాలకు సాగునీరు అందించే ఈ కాల్వ చెట్లు, పూడికతో నిండి పోయింది. దాంతో సాగునీటి సరఫరాకు ఆటంకం కలుగుతోంది. ఫలితంగా రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపధ్యంలో స్థానిక టీడీపీ నాయకులు ముందుకు వచ్చి పొక్లెయిన్‌తో కాల్వను బాగు చేయించారు. వారిలో కూటమి నేతలు నెల్లూరి రామకోటయ్య, షేక్ జానయ్య, కోటా సాయన్న, షేక్ హసనయ్య, కోటా మధు, తోట నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఆదాయానికి గండికొడితే చర్యలు తప్పవు: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని జీఎంసీకి సంబంధించిన మార్కెట్లు, సైకిల్ స్టాండ్లు, మురుగుదొడ్లు, సండ్రీస్ మార్కెట్లలో ఆశీలను నగరపాలక సిబ్బందికి మాత్రమే చెల్లించి రశీదు పొందాలని, దళారులు వసూళ్లకు వస్తే నేరుగా నగరపాలక సంస్థ కాల్ సెంటర్‌కి కాల్(0863-2345 103) చేసి ఫిర్యాదు చేస్తే భాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతా మని నగర కమిషనర్ పులి శ్రీనివా సులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు నగరపాలక సంస్థకు చెందిన వివిధ మార్కెట్లు, సైకిల్ స్టాండ్లు, మరుగుదొడ్ల వద్ద నుంచి ఆశీలు వసూళ్లకు గతంలో పాటదార్ల గడువు ముగిసినందున, నూతనంగా టెండర్ కం ఓపెన్ ఆక్షన్ ఆమోదం కోసం జీఎంసీ స్థాయి సంఘానికి పంపామన్నారు. ఆమోదం వచ్చే వరకు జీఎంసీ సిబ్బందే డిపార్ట్‌మెంట్ వసూళ్లు చేస్తున్నారన్నారు. కావున నగరం లోని నగరపాలక సంస్థకు ఆశీలు చెల్లించే వారు కేవలం నగర పాలక సంస్థ ఐడి కార్డ్‌తో, జీఎంసీ అధీకృత రశీదు అందించే వారికే ఆశీలు ఇవ్వాలని తెలిపారు. జీఎంసీకి చెందిన కొల్లి శారద హోల్‌సెల్ కూరగాయల మార్కెట్, పీవీకే నాయుడు కూరగాయల మార్కెట్, పాల ఆసుపత్రి వద్ద కూరగాయల మార్కెట్, అరండల్ పేట 1వ లైన్‌లోని పచ్చ గడ్డి మార్కెట్, సండ్రీస్ మార్కెట్లో వ్యాపారుల నుంచి, పీవీకే నాయుడు మార్కెట్ ఉత్తర, దక్షిణం వైపు ఫెన్సింగ్‌లో, వెన్ లాక్ మార్కెట్‌లో సైకిల్ స్టాండ్లు, కొల్లి శారద హోల్‌సెల్ కూరగాయల మార్కెట్ వద్ద, ఎన్టీఆర్ బస్టాండ్, కృష్ణా పిక్చర్ ప్యాలెస్ సెంటర్, బండ్ల బజార్ వద్ద, గాంధీ పార్క్ వద్ద, విజ్ఞాన మందిరం రోడ్‌లోని, తహశీల్దార్ (వెస్ట్) కార్యాలయం వద్ద, పాల ఆసుపత్రి వద్ద, నాజ్ సెంటర్ వద్ద ఉన్న మరుగుదొడ్ల నిర్వహణ రుసుములను జీఎంసీ సిబ్బందే వసూళ్లు చేస్తున్నారని, దళారులకు ఆశీలు చెల్లించవద్దని కమిషనర్ తెలిపారు. ఆయా ప్రాంతాల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల ఆధ్వర్యంలో అడ్మిన్ కార్య దర్శులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకొని, నగర పాలక సంస్థ నిర్దేశించిన రుసుమును వసూళ్లు చేసి, సంతకం చేసిన రశీదును అందించాల న్నారు. ఆశీలు వసూళ్లపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, రోజువారీ వసూళ్ల వివరాలను అందిం చాలన్నారు. డిప్యూటీ కమిషనర్ ఆశీలు వసూళ్లపై క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా చిలకలపూడి పాపారావు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఉమ్మడి గుంటూరు జిల్లా రేపల్లె మండలం లంకెవానిదిబ్బ గ్రామ సర్పంచి, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీసీ నాయకుడు చిలకలపూడి పాపారావును ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా కూటమి ప్రభుత్వం నియమిం చింది. బ్రాడీపేటలో ఉన్న 'ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సర్పంచులు సమా వేశమై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్య మంత్రి, పంచాయితీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు చెందిన బీసీ నాయకుడిని రాష్ట్ర ఛైర్మన్‌గా నియమించడం కూటమి ప్రభుత్వానికే చెల్లింద న్నారు. ఒక మత్స్యకార వర్గానికి చెందిన చిలకల పూడి పాపారావుని రాష్ట్ర చైర్మన్‌గా నియమించటం అందులో స్థానిక సంస్థల నుంచి సర్పంచ్‌ని ఎన్నిక చేయటం మంచి పరిణామమన్నారు. కూటమి ప్రభుత్వానికి బడుగు బలహీన వర్గాల పట్ల ఉన్న చిత్తశుద్ధికి ఇదొక నిదర్శన మని కొనియాడారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా పున్నవల్లి గ్రామ సర్పంచ్ కె.మోహనరావు, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సర్పంచులు కొర్నెపాటి అశోక్ కుమార్, తోకల సరోజినీ నరసింహారావు, మబ్బు శిరీష సుధాకర్, సూర్య ప్రకాశరావు, కూటమి నాయకులు పి.రామయ్య, కాకి శ్రీనివాసరావు, మేడా ఏడుకొండలు, గడ్డిపాడు రాంబాబు, సీతారాం రెడ్డి, గంగిరెడ్డి పరమారెడ్డి పాల్గొన్నారు.

రేపు వీధి వ్యాపారుల సంఘాలతో ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలో వీధి వ్యాపారుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం సాయంత్రం 5 గంటలకు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమా వేశ మందిరంలో వీధి వ్యాపారుల సంఘాలతో ప్రత్యేక సమావేశం జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివా సులు శనివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. నగరం లోని ప్రధాన రోడ్లు అంతర్గత రోడ్లు వివిధ డ్రైన్లపై కూడా వీధి వ్యాపారులు తమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహి స్తున్నారన్నారు. ప్రధాన డ్రైన్ల పూడికతీత పనులకు ఆటంకం ఏర్పడుతున్నందున తేలికపాటి వర్షానికే రోడ్లు వర్షపు నీరు నిలబడి ప్రజలు అవస్థలు పడుతున్నారని, మురుగు నీరు పారుదలకు ఆటంకం ఏర్పడుతుందన్నారు. నగరపాలక సంస్థ దఫాల వారీగా నగరంలోని డ్రైన్ ఆక్రమ ణల తొలగి ంపు చేపట్టామన్నారు. ఆక్రమణల తొలగింపు వీధి వ్యాపా రుల సమస్యలపై చర్చించడానికి సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశానికి వీధి వ్యాపార సంఘాల ప్రతినిధులు హాజరుకావాలని కమిషనర్ కోరారు.

సజావుగా ఏఎన్‌యూ దూరవిద్య ఎంబీఏ, ఎంసీఏ ఉమ్మడి ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యం దూరవిద్య కేంద్రం ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మిని స్ట్రేషన్ (ఎంబీఏ), మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసీఏ) కోర్సులలో ప్రవేశ పరీక్ష శనివారం సజావుగా జరిగినట్లు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయల పాటి వెంకటేశ్వర్లు, దూర విద్యా కేంద్ర పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్‌లు తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీతో పాటు ఆదిత్య డిగ్రీ కాలేజ్(కాకినాడ), ఎంవిఎ ఆర్‌వీఎస్ సిద్ధార్థ డిగ్రీ కాలేజ్(విశాఖపట్నం), గీతం డిగ్రీ కాలేజ్(ఒంగోలు), గేట్ డిగ్రీ కాలేజ్(తిరుపతి), శ్రీ విజయ దుర్గ డిగ్రీ కాలేజ్(కర్నూలు), శ్రీ సాయి డిగ్రీ కాలేజ్(అనంతపూర్) ఈ పరీక్ష జరిగిందన్నారు. ఆదివారం సాయంత్రం ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల చేస్తామ న్నారు. ఈ నెల 15వ తేదీ లోగా ఆయా కోర్సులలో ప్రవేశాలు పొందాలని సూచించారు.

మున్సిపల్ కమీషనర్ ఐ.ఎస్.డబ్ల్యు.ఎం. ప్లాంట్ తనిఖీ

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ పట్టణంలోని కారం పూడి మార్గంలో ఉన్న చెకెవాగు ఇంటి గ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ (ఐఎస్‌డబ్ల్యుఎం) ప్లాంట్‌ను గౌరవ ఎమ్మెల్యే జి.వి ఆంజనేయులు సూచన మేరకు మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ శనివారం పరిశీలించారు. ఐ.ఎస్.డబ్ల్యు.ఎంలో విండ్రోస్ విధానం ద్వారా తయారు చేసిన ఎరువులను కమిష నర్ పరిశీలించారు. విండ్రోస్ విధానము నుండి ఎరువు తయారీ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి పలు సూచనలు చేశారు. విండ్రోస్ విధానంలో ఏరోబిక్ కంపోస్టింగ్ ఉంటుంది. ఇక్కడ సేంద్రీయ వ్యర్థాలు పోషకాలు అధికంగా ఉండే ఎరువులుగా కుళ్ళి పోతాయి. ఈ పర్యావరణ అనుకూల పద్ధతి వ్యర్థాల పరిమా ణాన్ని తగ్గిస్తుంది. హానికర మైన వ్యాధికారకా లను తొలగి స్తుంది. తడిచెత్త ద్వారా నాణ్యతగల కంపోస్ట్ ను ఉత్పత్తి చేస్తుం దని తెలిపారు. కమిషనర్ ఐ.ఎస్.డబ్ల్యు.ఎం సిబ్బందికి పలు సూచనలు చేశారు. విండ్రోస్ ప్లాట్‌ఫార్మ్ సంఖ్యను పెంచాలని తడి చెత్తను కంపోస్ట్ చేయడానికి అనువైన పరిస్థితులను నిర్వహించడానికి ఉష్ణోగ్రతను క్రమం తప్పకుండా పర్యవేక్షిం చాలని, నీటి ఎద్దడిని నివారించ డానికి సమర్థవంతమైన తేమ నిర్వహణను అమలు చేయాలని, కుళ్ళి పోయే ప్రక్రియను వేగవంతం చేయడానికి గాలి ప్రసరణను సరిచూసుకోవాలని, లీచెట్ సేకరించు పిట్ పై మూతను ఏర్పాటు చేయాలన్నారు.

మెరుగైన పారిశుధ్యం పనులు

విశాలాంధ్ర-దాచేపల్లి: నగర పంచాయతీ సహా మిగతా గ్రామీణ మండలంలోని పలు గ్రామాల్లో అతిసార (డయే రియా) వ్యాపిస్తున్న నేపథ్యంలో నాయకులు, అధికారులు పారి శుధ్యం మెరుగుపై దృష్టి సారించారు. దీనిలో భాగంగానే కృష్ణా నదీ తీరానున్న పొందుగల పంచాయతీ పరిధిలో కార్యదర్శి గంటెల మణి కుమారి శనివారం చర్యలు చేపట్టారు. వాటిలో ప్రధానంగా స్లో శాండ్ సంప్‌ను కూలీల చేత శుభ్రం చేయించారు. కాల్వల్లో మురుగుతో పాటు పూడికను తీయించారు. వాటర్ ట్యాంకులు సహా పైపులైన్లలో లీకేజీలను బాగు చేయించారు.

విద్యార్థులకు వినికిడి మిషన్‌ల పంపిణీ

విశాలాంధ్ర-తుళ్లూరు: జాతీయ న్యాయ సేవల దినోత్సవ ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ జి నరేందర్ అధ్వర్యంలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, గురుదేవా ఛారిటబుల్ ట్రస్టు(విజయనగరం) వారి సహకారంతో విఐటి విశ్వవిద్యాల యం ప్రాంగణంలో మడోనా డెఫ్ అండ్ డంబ్ స్కూల్‌కి సంబంధించిన ప్రత్యేక ప్రతిభావంతులైన 62 మంది విద్యార్థులకు వినికిడి మిషన్ లను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ జి నరేందర్ మాట్లాడుతూ, న్యాయ సేవలు అందరికి అందుబాటులోకి తీసుకు రావ డం కోసం న్యాయ కళాశాల విద్యార్థులు కృషి చేయాలని కోరారు. న్యాయస్థానాలను సంప్రదిం చడానికి వెనుకాడకూడదని, వారి కోసం ఉచిత న్యాయ సహాయం అందుబాటులో వుందని తెలియ జేశారు. విఐటి విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ఎస్‌వి కోట రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి యం బబిత గురుదేవా ఛారిటబుల్ ట్రస్టు కో-ఆర్డినేటర్ జగదీష్ బాబు, ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయ సేవల కమిటీ కార్యదర్శి జి మాలతి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉప కార్యదర్శి, డాక్టర్ హెచ్ అమర రంగేశ్వర రావు, విఐటి లా కళాశాల డీన్ బెనర్జీ, లీగల్ ఎయిడ్ కో-ఆర్డినేటర్ మాళవిక పాల్గొన్నారు.

రాష్ట్ర చరిత్రలో స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమం

నూతన అధ్యాయానికి నాంది పలికింది

ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

విశాలాంధ్ర-చల్లపల్లి : స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం చేపట్టి పదేళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం ఉదయం గ్రామంలో వేడుకలు ఘనంగా జరిగాయి. స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డీ.ఆర్.కే.ప్రసాద్ - డాక్టర్ టీ.పద్మావతి ఆధ్వర్యంలో గంగులవారిపాలెం దారిలో హైవే వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛ సుందర చల్లపల్లి బోర్డు, నూతనంగా నిర్మించిన స్వాగత మార్గాన్ని అతిథులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్.వై.ఎస్పీ జూనియర్ కళాశాల వద్ద నుంచి చల్లపల్లి గ్రామపంచాయతీ వరకు భారీ పాదయాత్ర, మానవహారం నిర్వహించారు. దారి పొడవునా డప్పు వాయిద్యాల నడుమ స్వచ్ఛ కార్యకర్తల, కళాకారుల ఆటపాటలతో సందడిగా ముందుకు సాగారు. ఈ సందర్భంగా స్వగృహ హాలులో దశాబ్ద కాలపు స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తల నిర్విరామ కృషి సమీక్ష సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ చల్లపల్లి రూపురేఖలు మార్చి దేశస్థాయిలో గర్వదాయకంగా నిలిపేందుకు డీఆర్కే దంపతుల, స్వచ్ఛ కార్యకర్తల శ్రమ కీలకమన్నారు. స్వచ్ఛమైన మనసు కలిగిన కార్యకర్తలు నిర్వహిస్తున్న అద్భుతమైన కార్యక్రమాన్ని గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన డీఆర్కే దంపతులను విజయవాడకు ఆహ్వానించి సత్కరించారని, అనంతరం చల్లపల్లి వచ్చి స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమాలను తిలకించి డీఆర్కే బృందాన్ని అభినందించారని తెలిపారు. గత

ఐదేళ్ల వైసీపీ పరిపాలనలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలకు సరైన ప్రోత్సాహం లభించలేదన్నారు. తాజా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తొలినాళ్ళలోనే మచిలీపట్నంలో జరిగిన స్వచ్ఛతే సేవ సభకు చంద్రబాబు డీఆర్కే దంపతులను ఆహ్వానించి సత్కరించారని తెలిపారు. త్వరలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమాన్ని తిలకించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రకటించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం దేశంలో అనేక గ్రామాల్లో ప్రారంభమైనప్పటికీ సగర్వంగా తల ఎత్తుకొని చెప్పుకునే స్థాయిలో స్వచ్ఛ సేవలు కొనసాగిస్తున్న ఏకైక గ్రామం దేశం మొత్తంమీద చల్లపల్లి ఒకటే అన్నారు. సమాజాన్ని చైతన్య పరిచేందుకు ఈ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. కోటానుకోట్లు గడించిన వారు ఎందరో ఉన్నా స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం కోసం స్వచ్ఛందంగా విరాళాలు అందిస్తున్న ప్రతి ఒక్కరూ ఆదర్శప్రాయులు అన్నారు. పదేళ్ల క్రితం డాక్టర్ డీఆర్కే ప్రసాద్ ప్రారంభించిన స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమానికి డాక్టర్ పద్మావతి రాకతో స్వచ్ఛ సుందర చల్లపల్లిగా మారిందని, డాక్టర్ గురవారెడ్డి రాకతో పెనుమార్పు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో మరిన్ని మార్పులు తెచ్చేందుకు ప్రభుత్వపరంగా తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. శాంతా బయోటెక్ చైర్మన్ డాక్టర్ కె.వరప్రసాదరెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల్లో గొప్పదైన సమయాన్ని దానం చేస్తూ, శ్రమదానం కూడా చేస్తూ ధర్మం నడిచే నాలుగు పాదాల్లో ఒకటైన శౌచము సాధించేందుకు శ్రమిస్తున్న స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు స్ఫూర్తిదాయకులు అన్నారు. కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ఏవీ గురవారెడ్డి మాట్లాడుతూ ఉన్నత విలువలు కలిగిన డీఆర్కే ప్రసాద్ చేపట్టిన ఈ బృహత్కార్యాన్ని సాధించేందుకు సమిష్టి సహకారం అందిస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు ఆదర్శనీయులన్నారు. ఫలాపేక్ష లేకుండా సమయదానం శ్రమదానం చేస్తున్న స్వచ్ఛ కార్యకర్తలు అశ్విని దేవతలతో సమానం అన్నారు. చల్లపల్లిలో జరుగుతున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం గురించి తెలుసుకున్న ప్రముఖ దర్శకులు రాజమౌళి తండ్రి, రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్ తన ఎంపీ నిధుల నుంచి రూ.50 లక్షలు చల్లపల్లి

అభివృద్ధికి కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. డాక్టర్ డీ.ఆర్.కే.ప్రసాద్ - డాక్టర్ టీ.పద్మావతి దంపతులు మాట్లాడుతూ స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం నిర్వహణలో తమకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు.

విరాళాలు:

స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం నిర్వహణకు ప్రముఖ వైద్యులు డాక్టర్ దుగ్గిరాల శివప్రసాద్ రూ.2లక్షలు, డాక్టర్ మాలెంపాటి గోపాలకృష్ణయ్య రూ.25వేలు, ఘంటా హేమలత రూ.25వేలు, తుళ్ళూరి లక్ష్మీ నరసింహారావు రూ.10వేలు, ప్రాతూరి శాస్త్రి రూ.10 వేలు, ఉడత్తు వెంకటేశ్వరరావు రూ.10వేలు, వడ్డీ బ్రహ్మేశ్వరరావు రూ.5వేలు విరాళం అందచేశారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ, మారథాన్ రన్నర్ నాదెళ్ల సురేష్, స్వచ్ఛ చల్లపల్లి సలహాదారు ఉదయ్ సింగ్ గౌతమ్, దాసరి వెంకటరమణ (చిన్నాజీ), డాక్టర్ ముత్యాల వరప్రసాద్, ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, మండల కో-ఆప్షన్ షేక్ నబీఘోరీ, జనసేన మండల అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, సీపీఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, మాజీ ఏఎంసీ చైర్మన్ మండవ బాలవర్ధిరావు, డీఆర్ఓ సీసీ తూము వెంకటేశ్వరరావు, విశ్రాంత డీఎస్పీ కే.హరి రాజేంద్రబాబు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, విశ్రాంత ప్రిన్సిపాల్ ఎన్.రామారావు, వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, ప్రముఖులు పైడిపాముల రాజేంద్ర, అడపా గురవయ్య, అడపా రాంబాబు, కోట పద్మావతి, దాసి సీతారామరాజు, వరదా హరిగోపాల్, నిరంజన్, బీడీఆర్, రాయపాటి రాధాకృష్ణ, విజయ రమ, వాసుదేవరావు, సుభాషిణి, వేములు శ్రీనివాసరావు, కొర్రపాటి వీరసింహుడు, లక్ష్మీ సెల్వం, వేల్పూరి ప్రసాద్, పసుపులేటి సత్యం, రాజు, పల్నాటి భాస్కర్ - అన్నపూర్ణ, రాజబాబు, కస్తూరి ప్రసాద్, కస్తూరి శ్రీను, కస్తూరి విజయ్, బోలెం రామారావు, కోడూరు వెంకటేశ్వరరావు, మాలెంపాటి అంజియ్య, జాస్తి ప్రసాద్, సజ్జా ప్రసాద్, కే.మణి ప్రభాకర్, నాదెళ్ల వేణు, ఏబీ శంకరరావు, నాయుడు మోహనరావు, దేసు మాధురి, ఆకుల దుర్గాప్రసాద్, శివకుమారి, శివపార్వతి, నందేటి శ్రీను, రమణ, పెద్దసంఖ్యలో ప్రముఖులు, స్వచ్ఛ కార్యకర్తలు, పద్మావతి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళేశ్వర స్వామి సేవలో సింహాద్రి

విశాలాంధ్ర-ఘంటసాల : శ్రీకాకుళంలోని శ్రీకాకుళేశ్వర స్వామివారిని వైఎస్సార్సీపీ నేత డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు కుటుంబ సభ్యులు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన చంద్రశేఖర రావు దంపతులు సాష్టాంగ నమస్కారం చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖరరావు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులకు మంచి పంటలు చేతికి రావాలని ఆకాంక్షించినట్లు డాక్టర్ చంద్రశేఖర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ అవనిగడ్డ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, శ్రీకాకుళం వైఎస్సార్సీపీ నేతలు తిరుమలశెట్టి రాంబాబు, కొండవీటి కిషోర్, తుంగల ముసలయ్య, సిద్ధి భీమయ్య, కొల్లిపర అర్జునరావు, కిషోర్, చల్లపల్లి వైసీపీ నేతలు తారక జగదీష్, జగదీష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాలలో ఆన్‌లైన్ రిఫ్రెషర్ ప్రోగ్రామ్

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు లోని వి వి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాల వారు అఖిల భారత అధ్యాపకుల సంఘం, ఆంధ్రప్రదేశ్ శాఖ అనుసంధానంతో ఈ నెల 4 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు ఒక వారం రిఫ్రెషర్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్ నావిగేటింగ్ ద ఫ్యూచర్ ఆఫ్ ఫార్మాస్యూటిక్స్ అడ్రెస్సింగ్ ఛాలెంజెస్ అండ్ సీజింగ్ ఆపర్చూనిటీస్ అనే అంశం పై నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా కాకినాడ జెఎన్టియు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. వినయ్ కుమార్, బాపట్ల ఫార్మశి కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ వి. సాయి కిషోర్, జె. రమేష్ బాబు, ప్రొఫెసర్, చేబ్రోలు హను మయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్, గుంటూరు, డాక్టర్ ఎం. మోహన్ వర్మ, ప్రొఫెసర్, శ్రీ విష్ణు కాలేజీ ఆఫ్ ఫార్మశి, భీమవరం, డాక్టర్. ఎస్ వేంకటేశ్వర రావు, ప్రొఫెసర్, విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ ఫర్ ఉమెన్ మరియు డాక్టర్ జె. లీల సాయి లోకేష్, పోస్ట్ డాక్టరెల్ రిసెర్చర్, లోవ విశ్వవిద్యాలయం, యుఎస్ఎ వ్యవహరించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. లక్ష్మణ్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది అధ్యాపకులు మరియు పరిశోధకులు పాల్గొనారు. ఈ కార్యక్రమంలో ఫార్మాస్యూటిక్స్ విభాగానికి సంబంధించిన నూతన విజ్ఞానాన్నీ, నవీన పద్ధతులను, పరిశోధన మరియు ఉద్యోగ అవకాశాలపై వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు కార్యక్రమ కోఆర్డినేటర్ ఎస్ కె. రషీద్ మరియు ఆధ్యాపకులు డా .ఎస్ కె. అమీనాబీ , డా. వి. రవీష , డాక్టర్ టి. ప్రశాంతి, డాక్టర్ టి. బాలకృష్ణ, సత్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు విస్తృతం చేయండి

ఇంటర్నేషనల్ వాకర్స్ ప్రెసిడెంట్... వి మురళీ మోహన రావు.

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సమాజానికి మీరు చేస్తున్న సేవ అభినందనీయం. ఇదే స్ఫూర్తితో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఇంటర్నేషనల్ వాకర్స్ ప్రెసిడెంట్ మురళీమోహనరావు అన్నారు. శనివారం నగరంలోని పలు వాకర్స్ క్లబ్‌లను గుడ్‌విల్ విజిట్‌లో భాగంగా నగరంలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో పేదలకు సాయం చేయడానికి ఎన్నో సేవా సంస్థలు ముందుకు వస్తున్నాయి. పేదలకు అండగా ఉండటంతో స్వచ్ఛంధ సంస్థ పాత్ర కీలకంగా మారిందన్నారు. వారికి రూ.13,500తో పాటు రైస్ బ్యాగ్, దుప్పట్లను మురళీమోహనరావు, డిస్ట్రిక్ట్ వాకర్స్ గవర్నర్ డాక్టర్ చిన్నం రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం జై జవాన్ జై కిసాన్ వాకర్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావి కృష్ణారావు, మురళీకృష్ణ, క్లబ్ అధ్యక్షులు డిప్యూటీ గవర్నర్ డాక్టర్ బ్రహ్మదేశం వసంతకుమార్, కొండాయగుంట రాము, గుర్రం ఏడుకొండలు, బోడి ఆంజనేయరాజు, ఆశ్రమ సిబ్బంది దుర్గ, ప్రమీల, సూర్యకుమారి, జ్ఞానేంద్ర, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.